
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 278 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 23 ఆగస్టు 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 278 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 23 August 2024 PAGES : 8 PRICE : 5/-



## కార్పొరేట్ల రిమోట్‌తో
# మోదీ సర్కార్

- మోదీ గారూ... మీ ప్రవర్తన చాలా సిగ్గుచేటు
- అదానీని కాపాడేందుకు మోదీ కుటిల యత్నాలు చేస్తున్నారన్న షర్మిల
- బ్రిటీష్ వారితో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత కాంగ్రెస్‌దని వ్యాఖ్య

**అమరావతి**

ప్రధాని నరేంద్ర మోదీపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల మండిపడ్డారు. ప్రముఖ వ్యాపారవేత్త అదానీని కాపాడేందుకు మోదీ కుటిల యత్నాలు చేస్తున్నారని ఆమె విమర్శించారు. విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా బ్రిటీష్ వారిపై - మిగతా3లో

# అండగా ఉంటాం

- మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం
- ఫార్మా కంపెనీలో జరిగిన ఘటన తీవ్రంగా కలచివేసింది
- ఫార్మా ప్రమాదంలో తీవ్ర గాయాలైన వారికి రూ.50 లక్షలు
- స్వల్ప గాయాలైన వారికి రూ.25 లక్షలు
- ప్రకటించిన సీఎం చంద్రబాబు
- ఆస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శించిన సీఎం చంద్రబాబు
- బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం



**విశాఖపట్నం**

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఫార్మా కంపెనీ ప్రమాదంలో మృతుల కుటుంబాలకు రూ. కోటి, తీవ్ర గాయాలైన వారికి రూ.50 లక్షలు, స్వల్ప గాయాలైన వారికి రూ.25 లక్షలు చొప్పున సీఎం చంద్రబాబు పరిహారం ప్రకటించారు. ప్రమాదంలో గాయపడి విశాఖ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను సీఎం పరామర్శించారు. అనంతరం ప్రమాదం జరిగిన ఫార్మా కంపెనీని పరిశీలించిన అనంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఫార్మాసిటీలో జరిగింది ఒక దురదష్టకరమైన సంఘటన. బాధపడుతున్నా. మనసును కూడా కలచివేసింది. ఈ సంఘటన వల్ల 17 మంది చనిపోయారు. 36 మంది గాయపడ్డారు. వీరిలో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. 26 మందికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుంచి తెలుసుకున్నాను. ప్రమాదంలో గాయపడిన అందరినీ కలిసి వారితో మాట్లాడాను. వారితో ఒకటే చెప్పాను.. ధైర్యంగా ఉండాలని బాధితులకు భరోసా ఇచ్చాం. ఎన్నిరోజులైనా పర్వాలేదు ప్రభుత్వం అన్నీ చూసుకుంటుందని చెప్పాం. వీరిలో ఒకరికి 57 శాతం కాలిన గాయాలయ్యాయి. అతనితో కూడా మాట్లాడాను చాలా ధైర్యంగా ఉన్నాడు. మరొకరికి - మిగతా3లో



## అచ్యుతాపురం ఘటన బాధాకరం

- వైసీపీ నేత బొత్స సత్యానారాయణ
- నేడు వైసీపీ అధినేత జగన్ బాధిత కుటుంబాలను కలుస్తారని
- మృతుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి
- 24 గంటలు అయినా జిల్లా ప్రజా ప్రతినిధులు కనిపించటం లేదు

## పంచాయతీలకు
# అండగా ఉంటాం

- రూ. 4,500 కోట్లతో 87 రకాల ఉపాధి పనులు
- దేశంలోనే మొదటి సారిగా రాష్ట్ర వ్యాప్తంగా 13,326 పంచాయతీల్లో గ్రామ సభలు
- 54 లక్షల కుటుంబాలకు ఉపాధి
- మీడియా సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**అమరావతి**

జాతీయ ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా రూ.4,500 కోట్ల నిధులతో 87 రకాల పనులను గ్రామాల్లో చేపట్టనున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ఈ నెల 23న దేశంలో ఎన్నడూ లేని విధంగా ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో చేయాల్సిన పనులపై చర్చించేందుకు మొత్తం 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలను నిర్వహిస్తున్న నేపథ్యంలో పవన్ కళ్యాణ్ గురువారం మంగళగిరిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఏమన్నారంటే.. దేశంలోనే పంచాయతీ వ్యవస్థను మొదలు పెట్టిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. గత మూడు దశాబ్దాలుగా పంచాయతీలకు జాతీయ పండుగల నిర్వహణకు మైనర్ పంచాయతీలకు రూ.100, మేజర్ పంచాయతీలకు రూ.250 ఇస్తూ - మిగతా3లో



## తమిళగ వెట్రి కళగం పార్టీ ప్రారంభం

- పార్టీ జెండా, గీతాన్ని ఆవిష్కరించిన విజయ్..
- కులం, మతం, ప్రాంతం లింగం పేరుతో జరుగుతున్న వివక్షను మేం తొలగిస్తాం
- అందరికీ సమానహక్కులు, అవకాశాల కోసం కృషి చేస్తాం
- సమానత్వం అనే సూత్రాన్ని బలంగా సమర్థిస్తాం



### ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన
## గోద్రెజ్ ఇండస్ట్రీస్ అధినేత

అమరావతి విచ్చేసిన నాదిర్ గోద్రెజ్

రూ.2,800 కోట్ల పెట్టుబడులపై కీలక చర్చ

చర్చలు సంతృప్తికరంగా సాగాయన్న సీఎం చంద్రబాబు

**అమరావతి**

గోద్రెజ్ ఇండస్ట్రీస్ చైర్మన్ నాదిర్ గోద్రెజ్ నేడు ఏపీ సీఎం చంద్రబాబును కలిశారు. కేంద్ర ప్రాయోజిత పథకం ఎన్ఎంఈవో ఓపీ రాష్ట్రంలో అమలు జరుగుతున్న తీరు పట్ల ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంపై సీఎం చంద్రబాబు - మిగతా3లో

# అనధికార లే అవుట్లపై చర్యలు

- రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ మున్సిపాల్టీల్లోని లే అవుట్లలో 50 శాతం మేర అనధవికారిక లే అవుట్లు ఉన్నాయి
- అనధికారిక లే అవుట్ల ముందు బోర్డులు పెట్టాలని
- అనుమతులు లేని లే అవుట్ల సమాచారాన్ని ప్రకటనల రూపంలో మున్సిపల్ శాఖ వెల్లడిస్తోంది
- అనధికారిక లే అవుట్లపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు
- పురపాలక శాఖ మంత్రి నారాయణ




**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో అనధికార లే అవుట్లపై మున్సిపల్ శాఖ ఫోకస్ పెట్టింది. అనుమతులు లేని లే అవుట్లపై సీరియస్ యాక్షన్ తీసుకోవాలని పురపాలక శాఖ మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. పురపాలక, నగర పాలక సంస్థల పరిధిలో అనధికారిక లే అవుట్ల వివరాలను ప్రజల ముందు ఉంచాలని మంత్రి సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ మున్సిపాల్టీల్లోని లే అవుట్లలో 50 శాతం మేర అనధవికారిక లే అవుట్లు ఉన్నాయని మున్సిపల్ శాఖ ఇప్పటికే అంచనా వేసింది. దీంతో అనధికారిక లే అవుట్ల ముందు బోర్డులు పెట్టాలని మంత్రి నారాయణ ఆదేశించారు. ఇప్పటికే వివిధ మున్సిపాల్టీల పరిధిలో అనుమతులు లేని లే అవుట్ల సమాచారాన్ని ప్రకటనల రూపంలో మున్సిపల్ శాఖ వెల్లడిస్తోంది. అనధికారిక లే అవుట్లపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. మున్సిపాల్టీల్లోని అనధికారిక లే అవుట్లతో పాటు వివిధ అర్బన్ అథారిటీల పరిధిలో వేసిన - మిగతా3లో

# అండగా ఉంటాం

-మొదటిపేజీ తరువాయి

24 శాతం, ఇంకొకరికి 12 శాతం, మరొకరికి 10 శాతం కాలిన గాయాలయ్యాయి. ఒకరు ప్రమాదం జరిగిన షాక్ లో ఉన్నారు. ఆయన కూడా ఇప్పుడిప్పుడే రికవరీ అవుతున్నారు. బాగానే ఉన్నారు. డాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చాం.. ఎట్టిపరిస్థితుల్లో వైద్యం విషయంలో రాజీపడొద్దని చెప్పాం. అన్నివిధాల మానిటరింగ్ చేస్తున్నాం. ఏదేమైనా ఇది చాలా దురదష్టకరమైన సంఘటన. భవిష్యత్‌లో ఎలాంటి సంఘటన జరగకూడదని ఆలోచించే సమయంలో ఒక దురదష్టకరమైన సంఘటన, బాధాకరమైన సంఘటన జరిగింది. దీన్ని ఇదే చివరిది కావాలని నేను కోరుకుంటున్నా. బాధితులను చూశాక, వారి ధైర్యం చూశాక వెంటనే కోలుకుంటారనే ఆశాభావం నాకు కలిగింది. మీడియా కూడా ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రజలకు, కుటుంబసభ్యులకు అండగా ఉన్నామనే ధైర్యం కలిగించాలి. మళ్లీ వారిని మామూలు వ్యక్తులుగా తయారు చేయాలి. మేనేజ్‌మెంట్‌లో ఏమైనా అవకతవకలు జరిగి ఉంటే వారిపై చర్యలు తీసుకుంటాం అని వెల్లడించారు.

**ఫార్మా కంపెనీలో జరిగిన ఘటన తీవ్రంగా కలచివేసింది**

ప్రమాద వివరాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం అన్నివిధాలా చూసుకుంటుందని బాధితులకు సీఎం భరోసా ఇచ్చారు. ఎంత ఖర్చు అయినా రక్షించుకుంటామని హామీ ఇచ్చారు. తాము అండగా ఉంటామని.. ధైర్యంగా ఉండాలని బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ధైర్యం చెప్పారు. అవసరమైన వారికి ప్లాస్టిక్ సర్జరీ కూడా చేయిస్తామని అన్నారు. బాధితుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అయితే, మెడికవర్ ఆస్పత్రి దగ్గర సీఎం చంద్రబాబు భావోద్వేగం అయ్యారు. ఫార్మా కంపెనీలో జరిగిన ఘటన తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 17 మంది మృతి, 36 మందికి గాయాలయ్యాయాని అధికారులు చంద్రబాబుకు వివరించారు. 10 మందికి తీవ్రగాయాలు, 26 మందికి స్వల్పగాయాలు అయ్యాయని తెలిపారు.



**అచ్యుతాపురం బాధితులకు అండగా ఉంటానన్న సీఎం...**

అంతకు ముందు.. అచ్యుతాపురం ఫార్మా ప్రమాద బాధితులను మెడికవర్ ఆస్పత్రిలో సీఎం చంద్రబాబు నాయుడు పరామర్శించారు. ప్రమాద వివరాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. ప్రభుత్వం అన్నివిధాలా చూసుకుంటుందని బాధితులకు భరోసా ఇచ్చారు. ఎంత ఖర్చు అయినా రక్షించుకుంటామని హామీ ఇచ్చారు. తాము అండగా ఉంటామని.. ధైర్యంగా ఉండాలని బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ధైర్యం చెప్పారు. అవసరమైన వారికి ప్లాస్టిక్ సర్జరీ కూడా చేయిస్తామని అన్నారు. బాధితుల కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అయితే, మెడికవర్ ఆస్పత్రి దగ్గర సీఎం చంద్రబాబు భావోద్వేగం అయ్యారు. ఫార్మా కంపెనీలో జరిగిన ఘటన తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. 17 మంది మృతి, 36 మందికి గాయాలయ్యాయాని అధికారులు చంద్రబాబుకు వివరించారు. 10 మందికి తీవ్రగాయాలు, 26 మందికి స్వల్పగాయాలు అయ్యాయని తెలిపారు. బాధితులందరికీ మెరుగైన వైద్య సేవలందించాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఫార్మా ప్రమాద మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం ప్రకటించారు. తీవ్ర గాయాలైనవారికి రూ.50 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నట్లు వెల్లడించారు. స్వల్ప గాయాలైన వారికి రూ.25 లక్షల చొప్పున పరిహారం ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.

# పంచాయతీలకు అండగా ఉంటాం

-మొదటిపేజీ తరువాయి

వచ్చారు. ఇప్పుడు మనం తీసుకొస్తున్న పంచాయతీ సంస్కరణల్లో భాగంగా మైనర్ పంచాయతీలకు రూ.10 వేలు, మేజర్ పంచాయతీలకు రూ.25 వేలు నిధులను పెంచి పంచాయతీలకు అండగా ఉంటామని భరోసాను ఇచ్చాం. పంచాయతీ సంస్కరణలు కొనసాగింపులో భాగంగా ఈ నెల 23వ తేదీన గ్రామ సభలు నిర్వహిస్తున్నాం. గ్రామసభ అంటే ఏదో తూతూ మంత్రంగా చేయడం కాకుండా పంచాయతీలోని వారంతా కలిసి కూర్చొని గ్రామాభివద్ధి మీద నిర్ణయాలు తీసుకునేలా నిర్వహిస్తాం. మన గ్రామాలను మనమే పరిపాలించుకుందాం అనేలా వీటి నిర్వహణ ఉంటుంది. గత ప్రభుత్వంలో పంచాయతీలు నిర్వీర్యం అయ్యాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గత ప్రభుత్వంలో 2019%-%2023 సంవత్సరం వరకు రూ.40,579 కోట్లు నిధులు వచ్చాయి. ఈ పనుల పూర్తిస్థాయి ఫలితాలు మాత్రం క్షేత్ర స్థాయిలో కనిపించడం లేదు. గ్రామీణాభివద్ధి కోసం ఈ నిధులను సక్రమంగా వాడి ఉంటే దాని ఫలాలు కనిపించేవి. కానీ గత ప్రభుత్వంలో ఈ నిధులను ఇష్టానుసారం ఖర్చు చేశారు. కరోనా సమయంలో ఈ నిధులను ఇష్టానికి వాడుకున్నారు. దీంతో పాటు గత ప్రభుత్వంలో పంచాయతీల ఆదాయం కూడా గణనీయంగా తగ్గిపోయింది. 2014%-%19 వరకు



రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీల ఆదాయం రూ.240 కోట్లు ఉంటే, 2019%-%23 సంవత్సరాల్లో ఆ ఆదాయం గణనీయంగా తగ్గి కేవలం రూ.170 కోట్లే వచ్చింది. క్షేత్రస్థాయిలో పంచాయతీల ఆదాయం తగ్గిపోవడానికి గత ప్రభుత్వ విధానాలే కారణం. కూటమి ప్రభుత్వం పంచాయతీలకు సర్వ స్వతంత్రత తీసుకురావాలనే సంకల్పంతో పని చేస్తోంది. పంచాయతీలు వాటి కాళ్ల మీద అవే నిలబడి స్వయం సమద్ధి సాధించేలా తయారు చేయాలనే పట్టుదలతో ఉన్నాం. పంచాయతీలకు సంబంధించిన విద్యుత్తును అవే ఉత్పత్తి చేసుకునేలా, వాటి ఆదాయం అవే సంపాదించుకునేలా తయారు చేస్తాం. రాష్ట్రాభివద్ధిలోనే కాకుండా దేశాభివద్ధిలోనూ రాష్ట్ర పంచాయతీలు కీలకంగా వ్యవహరించేలా తయారు చేస్తాం.

**ఆదాయం సృష్టిస్తాం..**

రాష్ట్రంలోని గొప్పదనం ఏమిటంటే ప్రతి గ్రామానికి ఒక ప్రత్యేకత ఉంటుంది. కళలు, ఆహార పదార్థాల తయారీ, వస్త్రాల తయారీ, ఇతర కళాకతుల తయారీ వంటి వాటికి మన గ్రామాలు ప్రత్యేకం. విశాఖపట్నం జిల్లాలో ఆనందపురంలో పూలు ప్రసిద్ధి. అరకులో అరకు కాఫీకు ప్రత్యేకత ఉంది. మంగళగిరి చీరలు, సత్యసాయి జిల్లాలో లేపాక్షి, బాపట్లలో వేటపాలెం గ్రామం, కష్ణాజిల్లాలో చిలకలపూడి, కొండపల్లి హస్త కళలకి ప్రసిద్ధి. ఇలాంటివి అన్ని జిల్లాల్లో ఉన్నాయి. వాటి ప్రత్యేకతలను గ్రామ సభల్లో గుర్తించి, నిర్ణయించి వాటిని ప్రమోట్ చేయాలని భావిస్తున్నాం. తయారు చేసే విశిష్టమైన వస్తువులు, ఆహార పదార్థాలను ఎగుమతులు చేసి సంపద సష్టించే మార్గాలను అన్వేషిస్తాం. గ్రామసభలకు యువత, మహిళలు విరివిగా పాల్గొవాలి. పంచాయతీల్లో మహిళలు ఎక్కువగా పాల్గొవాలని ఆయన వెల్లడించారు.

# నామినేటెడ్ పదవులకు మళ్లీ బ్రేక్

**విజయవాడ :** ఏపీలో నామినేటెడ్ పదవుల భర్తీ మరోసారి వాయిదా పడింది. పదవుల భర్తీ కోసం ఆశగా ఎదురు చూస్తున్న కూటమి నేతలకు తాజా పరిణామాలు మింగుడు పడటం లేదు. ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి నామినేటెడ్ పదవుల కోసం నేతలు ఆశగా ఎదురు చూస్తున్నారు. వీరిలో మాజీ మంత్రులు, జిల్లా పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు మొదలుకుని నియోజక వర్గ స్థాయి నేతలు మండల స్థాయి నేతలు కూడా ఉన్నారు. నామినేటెడ్ పదవుల కోసం వేల సంఖ్యలో దరఖాస్తులు రావడంతో వాటిని వడపోసి ఎంపిక చేసే ప్రక్రియ ఇప్పటికి కొలిక్కి రాలేదు.నామినేటెడ్ పదవుల భర్తీని మొదట అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఆగస్ట్ 15లోగా పూర్తిగా చేయాలని భావించారు. ప్రభుత్వం ఏర్పాటైన నెల రోజుల తర్వాత జులైలోనే ముఖ్యమైన పదవుల్ని భర్తీ చేస్తారని భావించినా అందులో జాప్యం జరుగుతూ వచ్చింది. మరోవైపు టీడీపీ-జనసేన-బీజేపీల మధ్య పదవులు పంపకంపై ఇంకా స్పష్టత రాలేదని తెలుస్తోంది.నామినేటెడ్ పదవుల భర్తీలో టీడీపీకి మొదటి ప్రాధాన్యం, జనసేన, బీజేపీలకు తర్వాత ప్రాధాన్యత ఇవ్వాలని టీడీపీ పెద్దలు భావించారు. కూటమి ఏర్పాటుతో పలువురు టీడీపీ సీనియర్లు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కోల్పోయారు. జనసేన 21 స్థానాల్లో పోటీ చేసి గెలిచింది. బీజేపీకి కేటాయించిన సీట్లలో కూడా మెజార్టీ స్థానాలను దక్కించుకుంది. ఎన్నికల్లో ఫలితాలు రికార్డు స్థాయిలో రావడం కూడా ఒత్తిడి పెరగడానికి కారణం అయ్యింది. మూడు పార్టీలకు పోటీ చేసిన వాటిలో మెజార్టీ స్థానాల్లో గెలుపొందడంతో నామినేటెడ్ పదవులపై అంచనాలు



కూడా పెరిగాయి.మరోవైపు నామినేటెడ్ పదవుల పంపకం నేడో రేపో జరుగుతుందని పుకార్లు షికార్లు చేస్తున్నా ఆ దిశగా ప్రయత్నాలు మాత్రం జరగడం లేదు. నామినేటెడ్ పదవుల భర్తీ విషయంలో టీడీపీ-జనసేనలు సానుకూలంగానే ఉన్నా బీజేపీ మాత్రం తమకు ఎక్కువ ప్రాధాన్యత కావాలని పట్టుబడుతోంది. సీట్ల సర్దుబాటు సమయంలో ఇచ్చిన వాటితో సరిపెట్టుకున్నా నామినేటెడ్ పదవుల విషయంలో మాత్రం వెనక్కి తగ్గకూడదని ఆ పార్టీ యోచిస్తోంది. క్షేత్ర స్థాయిలో క్యాడర్‌ను బలోపేతం చేయడానికి పార్టీ నేతలకు పదవులు కీలకమని ఆ పార్టీ యోచిస్తోంది.మొత్తం అందుబాటులో ఉన్న పదవుల్లో తొలుత 30 నుంచి 50శాతం పదవుల్ని భర్తీ చేయాలని ఆ తర్వాత మిగిలిన భర్తీ చేయాలని భావించారు. మొదట భర్తీ చేసే వాటిలో 50శాతం పదవుల్ని టీడీపీకి 30శాతం జనసేనకు మిగిలినవి బీజేపీకి ఇవ్వాలని ప్రతిపాదించినట్టు తెలుస్తోంది. అయితే ఈ ప్రతిపాదనకు బీజేపీ సుముఖంగా లేనట్టు తెలుస్తోంది. మరిన్ని పదవుల కోసం ఆ పార్టీ పట్టుబట్టడంతోనే నామినేటెడ్ పదవుల భర్తీ వాయిదా పడినట్టు తెలుస్తోంది.మరోవైపు నామినేటెడ్ పదవుల కోసం టీడీపీ కార్యాలయానికి భారీగా దరఖాస్తులు చేరుకున్నాయి. మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి పదవుల కోసం నేతలు విస్తృతంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఐదేళ్లు పార్టీలో తాము చాలా కష్టపడ్డామని.. ఆర్థికంగా నష్టపోయామని, తమపై కేసులు కూడా ఉన్నాయని దరఖాస్తుల్లో చెబుతున్నారు.తమ వివరాలతో పాటు ఎమ్మెల్యేలు, మంత్రులు, సీనియర్ నేతల సిఫార్సుల లేఖలను కూడా వీటికి జత చేస్తున్నారు. నామినేటెడ్ పదవులు కేటాయించాలని ఇప్పటి వరకు సుమారు 23 వేల దరఖాస్తులు పార్టీ కార్యాలయానికి వచ్చాయి. భారీగా దరఖాస్తులు రావడంతో వీటిని వడపోసే కార్యక్రమాన్ని పార్టీ చేపట్టింది. అందరికీ ఎలా సర్దుబాటు చేయాలనే అంశంపై తీవ్ర కసరత్తు చేస్తోంది.రాష్ట్ర స్థాయిలో సుమారు 103 కార్పొరేషన్లు ఉన్నాయి. ఒక్కొక్క దానిలో ఛైర్మన్‌తోపాటు 11 మందికి డైరెక్టర్లుగా నామినేట్ చేసుకునే అవకాశం ఉంది. తద్వారా 1,130 మంది వరకు నామినేట్ చేసుకునే అవకాశం ఉంది. ఇవి కాకుండా మరో 300 పదవులు ఉండే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.జిల్లాల్లో గ్రంథాలయ సంస్థలు, మండల స్థాయిలో మార్కెట్ యార్డు కమిటీ పదవులు కూడా ఉన్నాయి. మొత్తం సుమారు 2,500 మందికి నామినేటెడ్ పదవులు దక్కే అవకాశం ఉంటుందని నేతలు చెబుతున్నారు.తాజాగా మూడు పార్టీల మధ్య పదవుల పంపకంపై ఏకాభిప్రాయం రాకపోవడంతో నామినేటెడ్ పదవులపై ఆశలు పెట్టుకున్న వారికి ఉస్సురుమంటున్నారు.

## అనధికార లే అవుట్లపై చర్యలు..

-మొదటిపేజీ తరువాయి



అనధికారిక లే అవుట్ల మీద మున్సిపల్ శాఖ ఫోకస్ పెట్టిందన్నారు. అర్బన్ అథారిటీల పరిధిలో 50 శాతానికి మించి అనధికారిక లే అవుట్లు ఉంటాయని మున్సిపల్ శాఖ ఇప్పటికే అంచనా వేసింది.

**యథేచ్ఛగా అక్రమ లే అవుట్లు..**

రాష్ట్రవ్యాప్తంగా గత ఐదేళ్లలో యథేచ్ఛగా అక్రమ లే అవుట్లు వెలిశాయి. ముఖ్యంగా కొందరు ప్రజాప్రతినిధుల అండతో వారి అనుచరులు ఈ అక్రమ లేవుట్లు వేసి విక్రయించేశారు. ప్రభుత్వంలో ఉండటంతో అధికారులు సైతం ఎలాంటి అభ్యంతరం పెట్టలేదు. ఎటువంటి అనుమతులు లేకుండా లే అవుట్లు వేశారనే ఆరోపణలు వచ్చినా ప్రభుత్వం, అధికారులు స్పందించలేదు. శ్రీకాకుళం జిల్లా నుంచి రాయలసీమ జిల్లాల వరకు ఇదే పరిస్థితి ఉన్నట్లు తెలుస్తోంది. కొందరు రియల్టర్లు నాలా కన్వర్షన్ లేకుండానే అనధికార లేఅవుట్లు వేసి విక్రయించినట్లు తెలుస్తోంది.

**కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత..**

తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అక్రమ లే అవుట్లపై ఉక్కుపాదం మోపారు. అనుమతులు లేని లే అవుట్ల వివరాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ అధికారులు అక్రమ లే అవుట్ల వివరాలు సేకరిస్తున్నారు. సామాన్య ప్రజలు అక్రమ లే అవుట్లలో ప్లాట్లను కొనుగోలుచేసి మోసపోతున్నారు. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు మోసపోకుండా ఉండేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో భారీగా అక్రమ లే అవుట్లు వెలిసినట్లు తెలుస్తోంది. ఎన్నో ఫిర్యాదులు వచ్చినప్పటికీ అప్పటి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్న ఆరోపణలు ఉన్నాయి.

## అచ్యుతాపురం ఘటన బాధాకరం

**విశాఖపట్నం :** అచ్యుతాపురం ఎస్.ఇ.జెడ్‌లోని ఫార్మాలో జరిగిన ఘటన బాధాకరమని వైసీపీ నేత బొత్స సత్యానారాయణ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. బాధితుల ఆవేదన వర్ణనాతీతమన్నారు. ప్రభుత్వ తీరు బాధ్యతా రాహిత్యంగా ఉందని విమర్శించారు. రేపు (శుక్రవారం) మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత జగన్ బాధిత కుటుంబాలను కలుస్తారని తెలిపారు. కోటి రూపాయలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే మృతుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. 24 గంటలు అయినా జిల్లా ప్రజా ప్రతినిధులు కనిపించటం లేదన్నారు. మృతుల కుటుంబాలను ఓదార్చాల్సిన బాధ్యత సీఎంకు లేదా అని ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అన్నారు. పరిహారం చెక్కులు ఇచ్చిన తర్వాతే డెడ్ బాడీస్ తరలించాలన్నారు. గతంలో ఎల్.జి పాలిమర్స్ ఘటనలో అప్పటి వైసీపీ ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించిందని ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ వెల్లడించారు.

## కార్పొరేట్ల రిమోట్‌తో మోదీ సర్కార్

-మొదటిపేజీ తరువాయి

పోరాడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని ఆమె అన్నారు. అలుపెరుగని పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిందని చెప్పారు. మోదీ హయాంలో కార్పొరేట్ శక్తులు ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నాయని... ప్రజల ఆస్తులను దోచుకుంటున్నాయని విమర్శించారు. ప్రజలను లూటీ చేస్తున్న జలగలను తరిమికొడతామని చెప్పారు. కార్పొరేట్ల చేతిలో ఉన్న రిమోట్ కంట్రోల్ తో మోదీ సర్కార్ నడుస్తోందని అన్నారు. దేశాన్ని కాపాడుకోవడం కోసం కాంగ్రెస్ మరో పోరాటం చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ సంస్థలను జేబు సంస్థలుగా మార్చుకుని, ప్రతిపక్షాల మీద కక్షపూరిత దాడులకు పాల్పడే మోదీ నియంత పాలనపై కాంగ్రెస్ పోరాడుతుందని అన్నారు. అదానీ కోసం దేశాన్ని దారుణ పరిస్థితుల్లోకి మోదీ నెట్టేశారని చెప్పారు. అదానీ వ్యాపారాలపై దర్యాప్తును ప్రారంభించడం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. అదానీ విషయంలో మోదీ ప్రవర్తిస్తున్న తీరు సిగ్గుచేటని మండిపడ్డారు.

## ఏపీలో కొత్త కాలనీలపై మంత్రి పార్థసారథి ఏమన్నారంటే?



**ఎన్టీఆర్ జిల్లా, ఆగస్టు 22:** జిల్లాలోని జి.కొండూరులో, మైలవరం మండల పరిధిలోని పూరగుట్ట లే అవుట్లలో ఇళ్ల నిర్మాణలను ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్‌తో కలిసి రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌లు ) గురువారం పరిశీలించారు. నివాసితులతో మంత్రి పార్థసారథి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహదారులు, తదితర మౌలిక సదుపాయాలు లేక అక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.. 2025 మార్చి వరకు కొత్తగా కాలనీలు మంజూరు కావని తెలిపారు. స్థలం తీసుకొని ఇళ్ళు నిర్మించుకొని వారికి అవగాహన కల్పించి త్వరితగాతిన నిర్మించుకునేలా చూడాలన్నారు. మైలవరం పూరగుట్టలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. పూరగుట్ట లే అవుట్ లో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ కింద నిధులు కేటాయించి రహదారి అభివృద్ధి చేస్తామని, ఇక్కడ రహదారులు అభివృద్ధి చెందితే ఇంకా ఎక్కువ మంది లబ్ధిదారులు గృహనిర్మాణాలు పూర్తి చేస్తారన్నారు. ఇళ్ళు కట్టుకునే వారికి ఆన్‌లైన్, బిల్లుల చెల్లింపు ప్రక్రియ విధానాలను సరళీకృతం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. బేస్‌మెంట్ లెవల్ పూర్తి అయిన తరువాత పిల్లర్లపై స్లాబ్ వేసుకుంటే బిల్లు చెల్లించే అంశంపై చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. కొందరు లబ్ధిదారులు తాపీమేస్త్రీల మాటలు విని, ఇంటి నిర్మాణానికి హెవీ డిజైన్లు వాడుతున్నారని, దీనివల్ల ఖర్చు పెరుగుతుందన్నారు. ఎకానమీ డిజైన్లో ఇళ్ళు కట్టుకునే విధంగా లబ్దిదారులను ప్రోత్సహించాలని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ... పూరగుట్టలో బోర్లు, రహదారుల అభివృద్ధి, జంగిల్ క్లియరెన్స్, తదితర మౌలిక సదుపాయాలను కల్పిస్తామని అన్నారు. పెండింగ్ బిల్లులను కూడా వెంటనే చెల్లిస్తారని, గతంలో ఇల్లు మంజూరు అయి ఉన్నవారు మార్చి లోపు ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాల్సిందే అని... లేకుంటే వారికి మళ్ళీ భవిష్యత్తులో పక్కాగృహాలు మంజూరు కావని ఎమ్మెల్యే వెల్లడించారు.

## ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన గోద్రెజ్ ఇండస్ట్రీస్ అధినేత

-మొదటిపేజీ తరువాయి

స్పందించారు. రూ.2,800 కోట్ల పెట్టుబడులపై కీలక చర్చలు జరిగాయని వెల్లడించారు. అమరావతి, విశాఖపట్నంలో పురుగుమందుల తయారీపై చర్చించామని తెలిపారు. రొయ్యల మేత, ఆయిల్ పామ్ సాగుపైనా చర్చలు జరిగాయని చంద్రబాబు వివరించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పురోగతి దిశగా చర్చలు సంతృప్తికరంగా సాగాయని వెల్లడించారు.

**రాష్ట్రంలో పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నాం: మంత్రి నారా లోకేశ్**

ఏపీలో పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని మంత్రి నారా లోకేశ్ ఆహ్వానం పలికారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారని తెలిపారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాకారం దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. పెట్టుబడిదారుల పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# జిల్లాలో ఉచిత ఇసుక విధానాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు పటిష్ట చర్యలు

- ఇసుక తరలించే వాహనాల బుకింగ్ స్లిప్పులు తప్పనిసరి
- మీడియా సమావేశంలో కలెక్టర్, ఎస్పీ



(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఆగస్టు 22)

జిల్లాలో ఉచిత ఇసుక విధానాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఎస్పీ ఏ ఆర్ దామోదర్ తెలిపారు. గురువారం ప్రకాశం భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ, సెప్టెంబర్ 11వ తేదీన నూతన ఉచిత ఇసుక విధానం వస్తుందన్నారు. అప్పటి వరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉచిత ఇసుక పంపిణీకి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో మూడు స్టాక్ పాయింట్ల ద్వారా ఇసుక పంపిణీ జరుగుతుందన్నారు. జిల్లాలో 4వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని చెప్పారు. అవసరమైన పక్షంలో పొరుగు జిల్లాల నుంచి ఇసుక పంపిణీకి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇసుక కావాల్సిన వారు స్టాక్ పాయింట్

4



# నగర కమీషనర్ బదిలీ

ప్రభుత్వ ఉత్తర్వులు జారీ
త్వరలో నూతన కమీషనర్ రాక
ప్రజల ఆదారాభిమానులు చురగొన్న చంద్రశేఖర్‌రెడ్డి
అనతి కాలంలోనే ప్రజలతో ఆత్మీయ సంబంధం
కమీషనర్ సేవలు మరవలేనివి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 22)

పొదిలి నగర పంచాయితీ కమీషనర్ ఎల్ చంద్రశేఖర్‌రెడ్డి ని బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంకు ఆయనను బదిలీ చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొంది. సాధారణ ఎన్నికల సమయంలో ఆయన పొదిలికి వచ్చారు. వచ్చిన అనతి కాలంలోనే ప్రజా సమస్యల పరిష్కారం పై తనదైన శైలిలో పట్టు సాధించారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటు స్వయంగా సమస్య ఉన్న ప్రాంతాన్ని పరిశీలిస్తూ ప్రజలకు చాలా దగ్గరయ్యారు. పట్టణ అభివృద్ధికి విశేషంగా కృషి చేసి పట్టణంలో పలు మార్పులకు కారణమయ్యారు. ఇటువంటి అధికారి ఉంటే పట్టణం బాగా అభివృద్ధి చెందుతుంది అన్న సమయంలో బదిలీ కావడం విచారకరమని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

రాజకీయలకు అతీతంగా తనదైన శైలిలో సమస్యలు తెలుసుకొని సమస్యకు పరిష్కారం దొరికేవరకు వెంటాడేవారు. అటు రాజకీయ నాయకులకు, ఉన్నతాధికారుల వద్ద మన్నలు పొంది స్నేహశీలి, మృధు స్వభావిగా ప్రజల మనస్సు గెలుచుకున్నారు. కొత్తగా రాబోయే అధికారి ఎటువంటి పాలన అందజేస్తారో వేచి చూడాల్సిందే మరి...!

# ఎయిర్ పోర్టుల వంటి మౌలిక సదుపాయాలతోనే ఏపీ అభివృద్ధి

## ఎంపీ మాగుంట

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)

ఎయిర్ పోర్టులు, పోర్టుల వంటి మౌలిక సదుపాయాల విస్తరణతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఒంగోలులో ఎయిర్ పోర్టు నిర్మాణానికి సంబంధించి భూసేకరణపై గురువారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎం.పి.తో పాటు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. అనంతరం ఒంగోలు ఎం.పీ. మాగుంట శ్రీనివాసులురెడ్డి

4



# సీఐ మాట లెక్కలేదు ?

దందా దుకాణం పోలీస్ స్టేషన్ లోనే !
నిర్లక్ష్యంతో గత ఎస్ఐ విఆర్ కు !
యథేచ్ఛగా ఇసుకసురులు అక్రమ దందా !
పోలీసులపై పలు ఆరోపణలు

(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, ఆగస్టు 22)

జరుగుమల్లిలో అక్రమ ఇసుక దందా ఆగడం లేదు. సీఐ హాజరత్తయ్య విధులు చేపట్టిన వెంటనే ఇసుకాసురులను పిలిచి హెచ్చరించిన ప్రయోజనం లేకుండా పోయింది. చీకటిలో ఒక ట్రిప్పు, వెలుతురులో ఇంకో ట్రిప్పు వేసుకునే అక్రమార్కులు సిఐ మీటింగ్ తర్వాత ఏకంగా జరుగుమల్లి పోలీస్ స్టేషన్ అడ్డగా మార్చారు. గత ఎస్ఐ వెంకటేశ్వరరావు అక్రమ ఇసుక దందా నిర్వహించే వ్యక్తులతో సన్నిహితంగా ఉండడంతో జిల్లా ఎస్పీ ఆయనపై చర్యలు తీసుకున్నారు. విధులు నుండి తొలగించి విఆర్ కు పంపారు. ఘటన జరిగి రోజులు గడవక ముందే బహిరంగ అక్రమ ఇసుక రవాణా పలు అనుమానాలకు తావునిస్తోంది. ఇసుక వ్యాపారులకు సీఐ హెచ్చరికలు పెద్దగా వినిపించినట్లు లేవు. ఎంతోమంది ఎస్సైలు, సీఐలు వస్తారు వెళతారు మమ్మల్ని ఏం చేయలేరంటూ దందా రాయిళ్లు బహిరంగ సవాల్ విసరడం ఆశ్చర్యం. బహిరంగంగా ఇంత జరుగుతుండడంతో ఎవరి వాటా వాళ్లకు (తరువాయి 4లో...)



# కనిగిరిలో అధికారుల మార్పు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 22)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అధికారుల మార్పు జరుగుతుంది. ఇప్పటికే తహశీల్దార్ల బదిలీలు జరిగి వారు విధుల్లో చేరారు. గురువారం కనిగిరి, పామూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్లుగా షేక్ ఖాజావలి, భీమానాయక్‌లు విధుల్లో చేరారు. కనిగిరి నియోజకవర్గంలోని మండలాల్లో ఎస్ఐల పోస్టింగ్‌లు కూడా త్వరలో నూతన ఎస్ఐల పోస్టింగ్‌లు పడనున్నాయి. ఈ నెల 31న డిఎస్పీ రామరాజు పదవీ విరమణ చేయనున్నారు. వచ్చే నెలలో నూతన డిఎస్పీ కూడా కనిగిరికి రానున్నారు.



### కనిగిరి కమిషనర్ బదిలీ ఎప్పుడు?

కనిగిరి మున్సిపల్ కమిషనర్ టివి రంగారావు ఎన్నికలకు ముందు కనిగిరి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయన నిర్ణయాలు పట్టణ ప్రజలకు ఆమోదయోగ్యంగా లేవు. కనిగిరిలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. గతంలో రోజుకు 200 - 250 ట్యాంకర్ల ద్వారా నీటి రవాణా జరిగేది. అయితే నిధులు లేవనే సాకుతో నీటి రవాణాను 70 ట్రిప్పులకు కుదించడంతో పట్టణంలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిని నీటి సమస్య పై ప్రజలు నిలదీస్తున్నారు.

అంతే గాక కనిగిరి పట్టణానికి తాగునీరు అందించాల్సిన మున్సిపల్ మంచినీటి పథకాన్ని మూలన పడేశారు. ఎన్నికలకు ముందు వరకు నెలకు రూ.3 లక్షలు నిధులు అక్రమంగా డ్రా చేసారు. ఎన్నికల తర్వాత ఆ పథకానికి మరమ్మతులు చేసి పట్టణ ప్రజలకు తాగునీరు అందించాల్సి ఉంది. కానీ రామతీర్థం మంచినీటి పథకం ద్వారా గ్రామాలకు అందించాల్సిన మంచినీటిని పట్టణానికి అందిస్తూ పల్లె ప్రజల నోళ్ళు కొడుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గురువారం 24 మంది మున్సిపల్ కమిషనర్‌లను బదిలీ చేశారు. వారిలో కనిగిరి కమిషనర్ పేరు లేకపోవడంతో పట్టణ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను చేపడతున్న కమిషనర్ రంగారావును బదిలీ చేసి కనిగిరి పట్టణ ప్రజలకు మేలు చేసే అధికారిని నియమించాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, మున్సిపల్ ఉన్నతాధికారులను ప్రజలు కోరుతున్నారు.

# జిల్లాలో ఉచిత ఇసుక విధానాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు పటిష్ట చర్యలు



సమీపంలోని సచివాలయంలో ఇసుక బుక్ చేసుకోవాలన్నారు. ఇసుక లోడింగ్, రవాణాకు సంబంధించి ఒక ఇన్ వాయిస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇసుక లోడింగ్ కు సంబంధించి నిర్దేశించిన సమయానికి మాత్రమే వాహనాలు స్టాక్ పాయింట్ వద్దకు రావాలన్నారు. రవాణాకు సంబంధించి ట్రాక్టర్లు, లారీలకు వాటి కేటగిరి వారీగా నిర్దిష్ట చార్జీలను నిర్ధారించామన్నారు. అనధికారికంగా ఇసుక తవ్వినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉచిత ఇసుక పంపిణీపై ప్రజలు ఫిర్యాదు చేయడానికి టోల్ ఫ్రీ నంబర్లు 1800 599 4599 లేదా 6281799518 అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ఇసుక సరఫరా, రవాణాను ప్రభుత్వం మరింత కట్టుదిట్టం చేసిందని, వాహనాల బుకింగ్ స్లిప్ ఉన్న వాహనాలను మాత్రమే అనుమతించడం జరుగుతుందని, ఇవి లేకుండా ఇసుకను తరలించే వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఉచిత ఇసుక విధానానికి తూట్లు పొడవడానికి ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వారిపై పీ.డి. యాక్ట్ కింద చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుక తరలించే వాహనాలు బుకింగ్ స్లిప్‌లు తప్పనిసరి అని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, ఏఎస్పి కె నాగేశ్వరరావు, గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జగన్నాథరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎయిర్ పోర్టుల వంటి మౌలిక సదుపాయాలతోనే ఏపీ అభివృద్ధి

విలేకరులతో మాట్లాడుతూ, తాను 2004లోనే ఒంగోలులో ఎయిర్ పోర్టు నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదించానని తెలిపారు. ఒంగోలు ప్రాంతానికి ఎయిర్ పోర్టు చాలా అవసరమన్నారు. ఈ ప్రాంతంలో గ్రానైట్, ఆక్వా, పొగాకు పరిశ్రమలు ఉన్నాయని చెప్పారు. ఎయిర్ పోర్టు నిర్మాణానికి సంబంధించి కొత్తపట్నం మండల పరిధిలోని అల్లూరు, ఆలూరు ప్రాంతాల్లో భూమిని కూడా గుర్తించడం జరిగిందన్నారు. కారణాంతరాల వల్ల అప్పట్లో ఎయిర్ పోర్టు నిర్మాణం సాధ్యం కాలేదన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో కొత్తగా 7 ఎయిర్ పోర్టుల నిర్మాణం గురించి ప్రస్తావించారని, ఇందులో ఒంగోలు కూడా ఉందన్నారు. దీనిపై జాయింట్ కలెక్టర్ గతంలో ప్రతిపాదించిన 723 ఎకరాల భూమిని పరిశీలించడం జరిగిందన్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన అడ్డంకులను అధిగమించి ఒంగోలువాసుల ఎయిర్ పోర్ట్ కలను నిజం చేస్తామన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జానార్దన్ మాట్లాడుతూ, ఒంగోలు నగరానికి కేవలం 5 కిలోమీటర్ల దూరంలోనే ఎయిర్ పోర్టు నిర్మాణానికి అవసరమైన భూములు ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. విశ్వేశ్వర రావు, ఆర్.డి.ఓ. జి.వి సుబ్బారెడ్డి, కొత్తపట్నం తహసిల్దార్ మధుసూదన్‌రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# సీఐ మాట లెక్కలేదు ?

అందుతోందని గుసగుసలు లేకపోలేదు. పోలీసుల మాట లెక్కచేయని అక్రమ ఇసుక దందా పై సీఐ హజరత్తయ్య ఏ చర్యలు చేపడుతారో వేచి చూడాలి!

# జిల్లా డిప్యూటీ సీఈవోని కలిసిన డీవీఎంసి సభ్యులు కొప్పాల రఘు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 22)

దర్గామిట్ట, నెల్లూరు న్యూ జెడ్పి కార్యాలయం నందు జిల్లా డిప్యూటీ సీఈవో భూపతి చిరంజీవిని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు, పోలవరపు సుబ్బరాయుడు సీనియర్ దళిత నేత అరుణ కృపాకర్ మహిళా నాయకులు అమ్ములు, సౌజన్య మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు.

## పామూరు నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన భీమా నాయక్




(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 22)

పామూరు మండలం సిఐగా భీమా నాయక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. పామూరులో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుందని ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి ఉంటుందని ఆయన తెలిపారు.

# ఘనంగా ట్రస్ట్ మెడి రిహాబులేషన్ సెంటర్ ప్రారంభం









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)

స్థానిక కర్నూల్ రోడ్‌లోని డాక్టర్ మనం సింగయ్య చారిటబుల్ ట్రస్ట్ హాస్పిటల్( పాత ఆలూరి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్) నందు గురువారం మెడికల్ రిహాబులేషన్ సెంటర్‌ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, దామచర్ల నాగ సత్య లత ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ ఏవి సుందర్ రావు మాట్లాడుతూ కొత్త నూతన విధానంలో, ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ రిహాబులేషన్ సెంటర్‌నే ఇన్ పేషెంట్ సర్వీస్ ప్రారంభం ప్రకాశం జిల్లాలో మరి ఎక్కడా లేనివిధంగా ఒంగోలు వాసులకి, అందుబాటులో ఈ యొక్క మెడికల్ రిహాబులేషన్ సెంటర్, ఇన్ పేషంట్ సర్వీస్, క్యూ ఆర్ ఎస్ టి, హెచ్‌బీవోటి థెరపీలను ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్టు తెలిపారు. డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ ప్రతి పేషెంట్‌కు శస్త్ర చికిత్స కన్నా ఆ తర్వాత తీసుకునే వైద్యమే ఎంతో ముఖ్యమైందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మెరుగైన మరిన్ని వైద్య సేవలు అందించేందుకే ఈ మెడి రిహాబులేషన్ సెంటర్‌ని ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లా ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.డాక్టర్ ఆలూరి ప్రభాకర్ రావు మాట్లాడుతూ దీర్ఘకాలిక జబ్బులతో బాధపడే వారికి ఈ రీహబియులేషన్స్ సెంటర్ అమృతం వంటిదన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శరత్ చంద్ర,డాక్టర్ మౌనిక, డాక్టర్ సాయి గణేష్, మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

**రూరల్ వైసిపి ఇన్చార్జ్ ఆదాల**

**మాదరాజుగూడూరులో మాజీ ఎంపీ ఆదాల,**

**మాజీ డీసీసీబీ చైర్మన్ ఆనం పర్యటన**

**కార్యకర్తల గడప తొక్కి భుజం తట్టి భరోసా ఇచ్చిన ఆదాల**

**అధినాయకుల పర్యటనతో ఫుల్ జోష్‌లో వైసిపి కార్యకర్తలు, నాయకులు**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 22)

సాధారణ ఎన్నికల అనంతరం ఓటమితో డీలాపడిన నెల్లూరు రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులకు నేనున్నాను భయపడకండి, వచ్చేది మన ప్రభుత్వమే రానున్న రోజుల్లో మనకు అంతా మేలు జరుగుతుందని మనోధైర్యాన్ని నింపే క్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి కార్యకర్తలు, నాయకుల గడపలు తొక్కుతున్నారు. ఇందులో భాగంగా గురువారం సాయంత్రం రూరల్ నియోజకవర్గంలోని మాదరాజు గూడూరు గ్రామంలో డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయ్ కుమార్ రెడ్డి, ఎంపీపీ బూడిద విజయ్ కుమార్ యాదవ్, రూరల్ మండల వైసీపీ అధ్యక్షులు పుచ్చలపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి తదితరులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మాదరాజు గూడూరు గ్రామంలోని పలువురు వైసీపీ కార్యకర్తలు, నాయకుల నివాసాలకు స్వయంగా వెళ్లి వారిని భుజం తట్టి పలకరించి భయపడకండి, అధైర్య పడకండి, మీ అందరికీ అండగా నేనున్నాను అంటూ ఆదాల ప్రభాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు. ప్రతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, నాయకులకు జిల్లా, రాష్ట్ర వైసీపీ నాయకత్వం అన్నివేళలా అందుబాటులో ఉంటూ అండగా ఉంటుందని ఆయన కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపారు. కార్యక్రమంలో మాదరాజు గూడూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆళ్ల మనోహర్‌రెడ్డి, పందిపాటి గోపాల్‌రెడ్డి, తాంద్ర సుధాకర్, పుండ్ల చెంచు రెడ్డి, ఉమ్మడిశెట్టి సుధాకర్, నెలవాయి చంద్రారెడ్డి, ఆళ్ల పరంధామరెడ్డి, పుట్టయ్య, అనిల్, రాంబాబు, రామయ్య, గిరి, మస్తానయ్య, వెంకట రమణయ్య, తాంద్ర సురేష్, తాంద్ర వెంకటేశ్వర్లు కొండాపు రామయ్య తదితరులతోపాటు పార్టీ సీనియర్ నాయకులు పాశం శ్రీనివాస్, స్వర్ణ వెంకయ్య, జిల్లా వైసీపీ యూత్ అధ్యక్షులు మంగళ్లపూడి శ్రీకాంత్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, సిహెచ్ హరిబాబు యాదవ్, సిహెచ్ సూరిబాబు, ఆగాల శ్రీనివాసులురెడ్డి మాదరాజు గూడూరు గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో సిఐకి సత్కారం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 22)

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలువురు ఆర్యవైశ్యులు గురువారం నూతనంగా పొదిలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన టి వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరించారు. శాలువాలు కప్పి పూల బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ వెంట ఆర్యవైశ్య ప్రముఖులు సోమిశెట్టి చిరంజీవి, ఒగ్గు వెంకట్రామయ్య, సామి రాజ, భూమా రాంబాబు, మాజీ వైస్ సర్పంచ్ షేక్ జిలాని, వెంకటేశ్వర్లు (సరైనోడు), కోటి, తదితరులు ఉన్నారు.

# సిఐని సత్కరించిన టీడీపీ నేతలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 22)

పొదిలి నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన టి వెంకటేశ్వర్లును ఆ పార్టీలోని సీనియర్ నేతలంతా గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి పూల బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ శివాలయం కమిటీ ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, నాయకులు తానికొండ వెంకట్రావు, మీగడ ఈశ్వర్‌రెడ్డి, సోమయ్య, తలమల్ల వెంకట్రావు, షేక్ యాసీన్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేగలగడ్డ పెళ్లి సందడిలో పాల్గొన్న దద్దాల



(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, ఆగస్టు 22)

మండలంలోని కంకణంపాడు గ్రామంలో రేగలగడ్డ నడిపి మహాలక్ష్మయ్య, లక్ష్మమ్మ కుమారుడు వెంకటేశ్వర్లు వివాహ వేడుకలో కనిగిరి వైసీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుంటక తిరుపతి రెడ్డి,కుప్పనబోయిన వెంకటరామయ్య, ఏలికా నారాయణ, పొట్టెళ్ల మాలకొండయ్య, తాతపూడి నాని, కటికల వెంకటరత్నం, గోబ్బిళ్ల శ్రీను, రాజశేఖర్, నవీన్, గంజి రవీంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎలికా వివాహ వేడుకలో పాల్గొన్న కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్



(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, ఆగస్టు 22)

మండలంలోని అగ్రహారం గ్రామంలో ఎలికా చంద్రకళ పెళ్లిసందడిలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు. నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుంటక తిరుపతి రెడ్డి, ఎలికా నారాయణ,ఎలికా రవణయ్య , కుప్పనబోయిన వెంకట్రామయ్య,కటికల వెంకటరత్నం, గోబ్బిళ్ల శ్రీను, రాజశేఖర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పొదిలి సిఐగా బాధ్యతలు చేపట్టిన టి వెంకటేశ్వర్లు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 22)

పొదిలి సిఐగా టి వెంకటేశ్వర్లు గురువారం పొదిలి సర్కిల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నేతలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి యలమంద, మండల పార్టీ అధ్యక్షుడు మీగడ ఓబుల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముల్లా ఖుద్దూస్, జిల్లా కార్యదర్శి యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, మాజీ సర్పంచ్ ఉలవ గోపి, మల్లవరం వెంకట్రావు, మాజీ వార్డు సభ్యులు రోల్ల శీను, టీడీపీ నాయకులు చెన్నారెడ్డి , రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మానవతా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 22)
పొదిలిలోని వాసవి షాపింగ్ కాంప్లెక్స్‌లోని మానవత కార్యాలయంలో కమిటీ సభ్యులు, డైరెక్టర్‌లు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు కాటూరి పెదబాబు, తానికొండ వెంకట్రావు, కన్వీనర్ కల్లం వెంకట సుబ్బారెడ్డి, అధ్యక్షుడు సామంతపూడి నాగేశ్వరరావు, కార్యదర్శి అశోక్ బండి,పేర్ల శ్రీనివాసరావు, డాక్టర్ మణి, యర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, జి.శ్రీను,షేక్ రసూల్, యాసిన్, మోహన్ రావు, వెంకట్రావు, కిరణ్మయి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాములు విగ్రహ ప్రతిష్ట మహోత్సవంకు హాజరైన కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 22)
మండలంలో ఇన్నిమెర్ల గ్రామంలో గురువారం శ్రీ రామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని కార్యక్రమానికి కనిగిరి శాసనసభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం దేవాలయ కమిటీ అధ్యక్షులు గ్రామ పెద్దలు కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని ఘనంగా దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్ సిద్ధమూర్తి లక్ష్మణ రెడ్డి, బంక మాలకొండయ్య యాదవ్ , మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి, నల్లబోతుల వెంకటేశ్వర్లు తదితరులు ఎమ్మెల్యే ముక్కుఉగ్ర నరసింహ రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు బైరెడ్డి, జయరాం రెడ్డి, బోయల నారాయణరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మెగాస్టార్ పుట్టినరోజు సందర్భంగా వికలాంగులకు దుప్పట్లు పంచిన ఆకుపాటి మిత్రబృందం



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 23)
మండలంలోని కందుకూరు రోడ్డు నందలి గలసునందా వికలాంగుల సంక్షేమం కార్యాలయం లో గణంగా నిర్వహించడం జరిగింది.అనంతరం వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆకుపాటి మిత్ర బృందం, మాజీ వార్డు మెంబర్ నీరు కట్టు రసూల్, నక్క తిరుపతయ్య, రాంమూర్తి, బ్రహ్మనాయుడు, గంజికుంట సుబ్రహ్మణ్యం, గంధం వీరు నారాయణ,కటకం భాను,జంతిక శ్రీను, అఫ్రిధ్,గాడి మాల కొండయ్య, సునంద వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కందికట్టు హజరత్, మరియు వికలాంగులు మెగాస్టార్ చిరంజీవి అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామ సభలు విజయవంతం చేయండి

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



(షణ్ముఖ వెలుగు, కోవూరు, ఆగస్టు 22)
గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. నెల్లూరులోని ఆమె నివాసంలో మీడియాతో మాట్లాడుతూ పంచాయితీ పరిధిలో గ్రామ సభల ద్వారా సమిష్టి నిర్ణయాలు తీసుకునే ప్రజాస్వామిక సాంప్రదాయాన్ని గత ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. గ్రామసభలు తిరిగి నిర్వహించడం ద్వారా ఆసత్ సాంప్రదాయాన్ని తిరిగి కొనసాగించాలన్న ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచనల మేరకే ప్రతి పంచాయితీలో గ్రామసభ నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల కృషి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం రాష్టానికి రెండో విడత 15 వ ఆర్థిక సంఘ నిధులను విడుదల చేసిందన్నారు. గ్రామ సభలు నిర్వహించకుండా గ్రామ పంచాయతీల బ్యాంకు ఖాతాలకు ఒక్క రూపాయ జమ చేయకుండా, ఆర్థిక సంఘ నిధులను గత ప్రభుత్వం పక్కదారి పట్టించిందని గత వైసిపి ప్రభుత్వం పై ఆగ్రహావేశాలు వ్యక్తం చేసారు. గ్రామసభలకు హాజరై గ్రామాలలోని స్థానిక సమస్యలను అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తేవాలని ప్రజలను కోరారు. అధికారులు , స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రతి పంచాయితీలోను గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజల సమిష్టి నిర్ణయంతో గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు.

# రోడ్డు ఆక్రమణల పై జరిమానాలతో పాటు కఠిన చర్యలు తీసుకుంటాం

### కమిషనర్ సూర్యతేజ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 22)
పాదచారులు, వాహన చోదకులకు అడ్డంకిగా మారి ట్రాఫిక్ అంతరాయాలకు కారణమవుతోన్న రోడ్డు ఆక్రమణలపై జరిమానాలతో కూడిన కఠిన చర్యలు తీసుకుంటామని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ తెలిపారు. పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా గురువారం ఉదయం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం నుంచి సిరి మల్టీప్లెక్స్, అర్చన సినిమా హాలు మార్గంలో ఏసీ కూడలి వరకు అధికారులతో కలిసి పర్యటించారు.

ఈ సందర్భంగా వివిధ కూడళ్లలోని ఐ ల్యాండ్‌లను, డివైడర్లను పరిశీలించిన కమిషనర్, వాటికి పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టి పచ్చదనం పెంచాలని సూచించారు. ఫుట్ పాత్ లపై ఏలాంటి వాణిజ్య, వ్యాపార సైన్ బోర్డులు పెట్టవద్దని దుకాణదారులకు తెలియజేసి వాటిని తొలగించారు. నగర వ్యాప్తంగా ఫుట్ పాత్ లను పరిశీలించి ఆక్రమణలపై జరిమానాలు విధించాలని ఆదేశించారు. నగరంలోని అన్ని రోడ్లపై ఉన్న భవన నిర్మాణ సామాగ్రి ఆక్రమణలను తొలగించేలా యజమానులకు నోటీసుల ద్వారా తెలియజేయాలని టౌన్ ప్లానింగ్ విభాగాన్ని కమిషనర్ ఆదేశించారు. ఏ.సి కూడలిలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ను పరిశీలించి అవసరమైన మరమ్మతులు ఇతర వసతులను కల్పించేందుకు నివేదికలు సిద్ధం చేయాలని రెవెన్యూ విభాగాన్ని ఆదేశించారు. ట్రంక్ రోడ్డు ప్రాంతంలోని లాడ్జీలు, హోటళ్ళు ఇతర వాణిజ్య భవనాలను తనిఖీ చేసి వాటి అనుమతులు, డ్రైను, తాగునీటి కనెక్షన్లను పరిశీలించాలని కమిషనర్ ఆదేశించారు. నగర పాలక సంస్థ సూచించిన ప్రమాణాలు, నిబంధనలను ఉల్లంఘించిన వారిని గుర్తించి జరిమానాలు విధించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఏ.సి కూడలి సమీపంలోని బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులను విక్రయించడం, వ్యర్థాలను రోడ్లపై వేయడాన్ని గమనించిన కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంజ నీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈ.లు సంజయ్, చంద్రయ్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ దేవీ కుమారీ, టి.పి.ఓ. ప్రకాష్, డి. ఈ.ఈ.అనిల్, రెవెన్యూ అధికారి సమద్, ఇంజనీరింగ్, ప్లానింగ్, పబ్లిక్ హెల్త్ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసీపీ సీనియర్ నాయకులు స్వర్ణ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి వెంకయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆదాల





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 22)
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య జన్మదిన వేడుకలు నెల్లూరు రూరల్ వైసీపీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్వర్ణ వెంకయ్య జన్మదిన పుష్కరించుకొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను మాజీ పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి కట్ చేసి జన్మదినం జరుపుకుంటున్న స్వర్ణ వెంకయ్యకు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సీనియర్ పార్టీ నాయకులు రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఆదాల

### జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపిన ఆదాల

### ఉప్పుటూరు గ్రామ రైతుల సమస్యలపై కలెక్టర్‌తో చర్చ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 22)
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నూతన కలెక్టర్‌గా నియమితులైన ఓ ఆనంద్‌ని మాజీ పార్లమెంట్ సభ్యులు నెల్లూరు రూరల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి, డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డితో కలసి గురువారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్‌తో మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కొన్ని విషయాలుపైన సమగ్రంగా చర్చించారు. అదేవిధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై జరుగుతున్న అన్యాయాలను, అక్రమ కేసుల వ్యవహారంపై ఈ సందర్భంగా రూరల్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా రూరల్ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల వైస్సార్సీపీ కార్యకర్తలకు సంబంధించిన పలు సమస్యలపైన మాజీ డిసిసిబి అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి తో కలిసి రూరల్ వైసీపీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి కలెక్టర్ ఓ.ఆనంద్ తో చర్చించారు. నెల్లూరు రూరల్ మండలంలోని ఉప్పుటూరు గ్రామానికి సంబంధించిన ఆ గ్రామ రైతులతో కలసి రూరల్ వైసిపి ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి, డిసిసిబి మాజీ అధ్యక్షులు ఆనం విజయ్ కుమార్ రెడ్డి తదితరులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, సమగ్రంగా చర్చించారు. జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వంగా కలిసిన వారిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి మల్లు సుధాకర్ రెడ్డి, సిహెచ్ హరిబాబు యాదవ్, ఎంపీటీసీ సభ్యులు గునపాటి శ్రీనివాసులు రెడ్డి, సిహెచ్ సూరిబాబు, వారాల లక్ష్మీ నారాయణ, ఉడతా మురళి యాదవ్, ఉప్పుటూరు గ్రామ వైసీపీ నాయకులు అంబటి వెంకట నరపరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మదనపల్లి శివప్రసాద్, సుంకర శీనయ్య, వంటేరు దయాకర్, అల్లరి ఏడుకొండలు, అంబటి రఘురామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులే మిన్న



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 22)
మండలంలోని కంభాలపాడులో మెగాస్టార్ చిరంజీవి 69వ జన్మదిన వేడుకలు శ్రీ అంకాలమ్మ తల్లి దేవస్థాన ప్రాంగణంలో చిరంజీవి అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా అభిమానులు అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. మెగాస్టార్ అభిమాని తెలుగుదేశం పార్టీ నాయకుడు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ... కేంద్ర మాజీ మంత్రి, పద్మ విభూషణ్, మెగాస్టార్ కొణిదల శివ శంకర వరప్రసాద్ ( చిరంజీవి), సినీ రాజకీయరంగంలో మచ్చలేని నాయకుడని, 150 సినిమాల్లో నటించి, దేశవ్యాప్తంగా మూడువేల అభిమాన సంఘాలు స్థాపించి నేత్రదానం - రక్తదానం కార్యక్రమాలు చేపట్టారన్నారు. కరోనా సమయంలో పేద ప్రజలకు ఆక్సిజన్ సిలెండర్లు సరఫరా చేయడమే గాక.. పేద సినీ కళాకారులకు ఆర్థికంగా చేయుతనిచ్చి అండగా నిలిచిన మహోన్నత వ్యక్తిత్వం కల్గినవారు కొణిదేల శివ శంకర వరప్రసాద్ (చిరంజీవి) అని కొనియాడారు."ప్రార్థించే పెదవుల కన్నా... సహాయం చేసే చేతులే మిన్న" అన్న పెద్దల సూక్తిని అనుసరించి ప్రతి ఒక్కరూ మెగాస్టార్ చిరంజీవిని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగు జాడల్లో నడవాలని కోరారు. అభిమానులు కేక కట్ చేశారు. అమ్మ వారు (శ్రీ అంకాళ పరమేశ్వరి) చిరంజీవికి నిండు నూరేళ్లు ఆయురాగ్యాలు ప్రసాదించాలని, చిరంజీవి మరింత ఉత్సాహంగా (సినీమాల్లో నటిస్తూనే) సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని అమ్మవారిని ప్రార్థిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి నరసింహారావు (శైలు), డాక్టర్ నారపుశెట్టి నాయుడు, నేలటూరి డిబ్బారెడ్డి, గురిశెట్టి భార్గవ నాయుడు, కల్లూరి రవికుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

## కొమ్మూరు శ్రీనివాసరావు మరిన్ని అవార్డులు పొందాలి

### మీడియా కెమెరామెన్ అసోసియేషన్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)
ప్రపంచంలో ప్రతి సంవత్సరం ఫోటోగ్రఫీ కాంపిటీషన్స్ పెట్టినప్పుడు ఫస్ట్ ప్రైజ్ దక్కించుకునే ఫోటోలలో చాలా వరకూ ప్రకృతివే ఉన్నాయి. దాన్ని బట్టే ప్రకృతి ఫోటోగ్రఫీకి ఉన్న గొప్పదనాన్ని అర్థం చేసుకోవచ్చు. ప్రకృతిలో సరైన దృశ్యాన్ని క్యాప్చర్ చెయ్యడానికి కొంతమంది ఫోటోగ్రాఫర్లు నెలల తరబడి ఎదురుచూస్తారు. అలాంటి వాళ్ల లో కొమ్మూరు శ్రీనివాసరావు ఒకరని పలువురు కొనియాడారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల పరిధిలో నిర్వహించిన ఉత్తమ ఛాయాచిత్ర పోటీలలో విజేతగా ఎంపికైన ప్రకాశం జిల్లా ఒంగోలు వాసి హిందూ దినపత్రిక ఫోటోగ్రాఫర్ శ్రీనివాసరావు అభినందన సభలో ఒంగోలు పట్టణ ట్రాఫిక్ సీఐ పాండురంగారావు ఫోటోగ్రఫీలో శ్రీనివాసరావు సేవలను కొనియాడారు . ఒంగోలు మీడియా కెమెరామెన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు వేల్పుల నాగేశ్వరావు మాట్లాడుతూ ఎండాకాలం ముగిసి.. వానాకాలం వచ్చిన సమయం. ఈ టైమ్‌లో ప్రకృతి ఫోటోలు చాలా బాగుంటాయని ఓవైపు సూర్య కిరణాలు పడుతూ మరోవైపు పచ్చదనంతో నిండిన వాతావరణం.. ఫోటోలకు అందాన్ని ఇస్తుందని అటువంటి అందాలను తన కెమెరాలు బంధించడంలో శ్రీనివాసరావు తన నైపుణ్యాన్ని ప్రదర్శిస్తుంటాడని ఆయన మరిన్ని అవార్డులు పొంది జిల్లా మీడియా కెమెరామెన్ లకు మరింత గుర్తింపు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు ఇఫ్ తే కర్ భాష, కార్యదర్శి ప్రతాప్, కోశాధికారి రాజశేఖర్, బాలాజీ కుమార్, రాజు, మారుతి, వెస్పతోపాటు రిపోర్టర్లు, మీడియా కెమెరామెన్లు, ఫోటోగ్రాఫర్లు పాల్గొని శ్రీనివాస్‌కు అభినందనలు తెలిపారు.

## సబ్ స్టేషన్ స్థల పరిశీలన

(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, ఆగస్టు 22)
సబ్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని గురువారం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి గురువారం పరిశీలించారు. మండలంలో ని మురిగిమ్మి సమీపంలో సబ్‌స్టేషన్ నిర్మాణానికి అనువైన ప్రాంతాన్ని పరిశీలించారు. స్థానిక టీడీపీ నాయకులతో కలిసి ఆ స్థలాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. వ్యవసాయ బోర్ల పైనే ఆదారపడి రైతన్నలు పంటలు సాగు చేస్తున్నారని, లో ఓ ల్టేజి సమస్య తలెత్తకుండా ఉండేందుకు నూతన సబ్ స్టేషన్‌లను నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర తెలిపారు. ఆయన వెంట టీడీపీ నాయకులు హనుమారెడ్డి, కృష్ణారెడ్డి, కడప ఓబుల్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.



# ఓవర్ లోడ్‌తో ప్రయాణిస్తున్న ఆటోల స్పీడును అరికడతారా





**ప్రయాణికులకు భద్రత ఎక్కడ**
**దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు**
**లైసెన్సులు లేకుండా వాహనం నడపవచ్చా**
**ఆటోలలో ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారిన టేప్రీ కార్డు బాక్సులు**
**ఆటో డ్రైవర్ కి రెండు ప్రక్కల బాక్సులు తొలగిస్తారా**
**మద్యం సేవించి ఆటోలు నడిపే వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రతిరోజు నిర్వహిస్తారా**
**ప్రజల ప్రాణాలు కాపాడండి**
**సింగరాయకొండ నూతన ఎస్ఐ మహేంద్ర కి మండల ప్రజల విన్నపం**

**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, ఆగస్టు 22)**

మండల పరిధిలోని 10 గ్రామ పంచాయతీలలో ఆటోలు నడిపే డ్రైవర్ల ప్రయాణాలపై సింగరాయకొండ పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు కాపాడవలసిన బాధ్యత సింగరాయకొండ పోలీసులపై ఆధారపడి ఉందని మండల ప్రజానీకం చెప్పుకుంటున్నారు. అయితే ఈ నేపథ్యంలో భాగంగా ప్రధానంగా బింగినపల్లి ఉల్లపాలెం శానంపూడి పాకల కలికివాయి కనుమల్ల గ్రామ పంచాయితీలకు వెళ్లే ఆటోలలో ప్రయాణించే ప్రయాణికులను పలువురు ఆటో డ్రైవర్లు మితిమించిన ఓవర్ లోడుతో ప్రయాణికులను ఎక్కించుకొని రవాణా శాఖ ప్రభుత్వ నియమ, నిబంధనలు పూర్తిస్థాయిలో ఉల్లంఘించి ఆటో డ్రైవర్లు పలువురు ఓవర్ లోడుతో ప్రయాణికులను ఎక్కించి ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ప్రతిరోజు వారి గమ్యస్థానం చేరేంతవరకు ప్రాణాలు అరి చేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ కాలం గడపవలసిన పరిస్థితి ఏర్పడి ఉందని, ఆటోలో ప్రయాణించే ప్రయాణికులు పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ఒక్కొక్క ఆటోలో 19 నుంచి 21 మంది దాకా ప్రయాణికులను ఎక్కించి కిక్కిరిసిన ఆటోలో ఆటో డ్రైవర్లు ఆయా గ్రామ పంచాయతీలకు నిత్యం రాకపోకలు కొనసాగిస్తున్నారని, ఏ క్షణాన ఏ ప్రదేశంలో ప్రాణాలు ఎటువైపు నుంచి ప్రమాదం పొంచి ఉందోనని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే దీనికి తోడు లైసెన్సులు లేకుండా పలువురు ఆటో డ్రైవర్లు వాహనాల నడపడం పట్ల డ్రైవింగ్ చేతకాక చిన్న చిన్న పిల్లలు కూడా వాహనాలు నడుపుతున్నారని ప్రజలు చెప్పుకుంటున్నారు. ఆటోలో టేప్ రికార్డు సౌండ్ బాక్సులు ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఇబ్బందికరంగా కలిగిస్తూ మితిమించిన సౌండ్‌తో ప్రయాణికులకు శాపంగా మారిందని ఆటోలలో ప్రయాణిస్తున్న వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరొక ముఖ్య విషయం ఏమిటంటే మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఆటో డ్రైవర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ నియమించినట్లయితే మద్యం సేవించిన ఆటో డ్రైవర్లు విషయాలు పూర్తిగా బయటికి వస్తాయని ప్రయాణికులు చెప్పుకుంటున్నారు. అలాగే దీనికి తోడు ఆటో పై భాగాన ఎల్ఈడి తెలుపు రంగు బల్బులు రాత్రిళ్లు సింగిల్ లైట్ తో స్పీడు ఫోక్సు కలిగిన లైట్లు అమర్చుకొని ఎదురు వచ్చే వాహనాలకు అర్థం కాక ప్రమాదాలు జరుగుతున్న సంఘటన కూడా ఉల్లపాలెం బింగినపల్లి రోడ్లమీద ఇప్పటికే అధిక సంఖ్యలో ఆటో ప్రమాదాలు జరిగిన విషయాలకు కూడా సింగరాయకొండ పోలీసు వారి దృష్టికి ప్రజలు తెలియజేస్తున్నారు. ఏది ఏమైనా ఓవర్ లోడ్ తో ప్రయాణిస్తున్న ఆటోలు నడుపుతున్న డ్రైవర్లపై మద్యం సేవించి వాహనం నడుపుతున్న డ్రైవర్ పై లైసెన్సు లేకుండా మితిమించిన ప్రయాణికులను ఎక్కించుకొని ఓవర్ స్పీడ్‌తో ప్రయాణిస్తున్న వారిపై ఆటోలో టేప్ రికార్డులు ఏర్పాటు చేసుకొని ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్న వారి పట్ల డ్రైవర్‌కి, రెండు పక్కల సౌండ్ బాక్సులు అమర్చుకొని ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఉన్న ఆటో డ్రైవర్ల పై సింగరాయకొండ మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మహేంద్ర, సిబ్బంది తన ఎటువంటి చర్యలు తీసుకుంటారోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు, నేటి నుంచి పై విషయాలపై సింగరాయకొండ పోలీసులు నిఘా ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్లపై చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత సింగరాయకొండ పోలీసులపై ఆధారపడి ఉందని మండల ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు. మండల పరిధిలోని ప్రతి ఆటోను పరిశీలించి ఎల్ఈడి బల్బులు వెంటనే తొలగించి రవాణా శాఖ పోలీస్ రూల్స్ ప్రకారం ప్రభుత్వం నియమించిన ఆటో ముందు బాగానే ఉన్నా రెండు లైట్లు యథాప్రకారంగా ఉండే విధంగా పోలీసులు పరిశీలించి మితి మించిన హెడ్లైట్లపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఏది ఏమైనా సింగరాయకొండ మండలం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన మహేంద్రకి మండల ప్రజలు ప్రత్యేకంగా పై సమస్యలు విన్నవించుకుంటున్నారు. పై విషయాలపై సింగరాయకొండ పోలీసుల వెంటనే స్పందిస్తారని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

## శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఆగస్టు 22)**

పొదిలి పట్టణంలో శ్రావణి యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఘనంగా పద్మభూషణ్ మెగాస్టార్ కొణిదల చిరంజీవి పుట్టినరోజు వేడుకలు శ్రావణి వెంకటేశ్వర్లు సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 8:00 గంటలకు శ్రావణి ఎస్టేట్ నందుగల వెంకటేశ్వర స్వామి టెంపుల్‌లో శ్రావణి వెంకటేశ్వరు, మెగా అభిమానులు చిరంజీవి పేరు మీదట ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చిన్న బస్టాండ్ సర్కిల్ నందు మెగా ఫ్యామిలీ అభిమానులు , జనసైనికుల సమక్షంలో శ్రావణి వెంకటేశ్వర్లు చిరంజీవి చిత్రపటానికి పూలమాలవేసి, పాలాభిషేకాన్ని నిర్వహించి భారీ కేకును కట్ చేసి అభిమానులకు అందించడం జరిగింది. అలాగే పొదిలి గవర్నమెంట్ హాస్పటల్ నందు పేషంట్లకు గవర్నమెంట్ డాక్టర్ సమక్షంలో ఫ్రూట్స్, బ్రెడ్‌లను అందించి అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రజారాజ్యం పార్టీ పెట్టిన సమయంలో మెగా ఫ్యామిలీతో వారికున్న ఆత్మీయతను తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆలోచన విధానం ఎంతో గొప్పదని, వారి అధ్యక్షతన పంచాయతీ రాజ్ శాఖ పుంజుకుంటూ గ్రామ గ్రామంలో జనసేన ఇంకా బలోపేతం అవుతుందని తెలిపారు.

## నిర్మల్ కుమార్ దాతృత్వం ప్రశంసనీయం









**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 22)**

స్వయం ఉపాధి కింద మహిళలకు ప్రభుత్వం అందించాల్సిన కుట్టు మిషన్లను పది సంవత్సరాలుగా నిర్మల్ కుమార్ అందజేస్తున్నారు. నూటికో కోటికో ఒక్కరు... ఎవ్వరో ఎప్పుడో ఒక్కరు పుడతారు...అది మీరే మీరే మాస్టారు అంటూ ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో టైటస్ నిర్మల్ కుమార్ దాతృత్వాన్ని ప్రశంసించారు జనసేన నాయకులు గునుకుల కిషోర్. అబైండింగ్ హోప్ చర్చి నిర్వాహకులు టైటస్ నిర్మల్ కుమార్ ఆధ్వర్యంలో పేద మహిళలకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమంలో జనసేన నాయకులు గునుకుల కిషోర్,వారి సతీమణి విజయలక్ష్మి, నెహ్రూ యువ కేంద్ర డిస్టిక్ యూత్ ఆఫీసర్ ఏ మహేందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ జయప్రకాష్, సామాజిక వాదులు డేవిడ్, శోభ పాల్గన్నారు. ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతూ ఒక రోజా పువ్వు ఏ విధంగా పరిమళాలు వెదజల్లుతుందో అలా వారి సేవా గుణాన్ని విస్తరింపజేస్తూ సాగుతున్న నిర్మల్ కుమార్ ఎవరికీ తెలపకపోయినా కూడా వారి గొప్పతనం అందరికీ తెలియజేయబడుతుంది. మూడు సంవత్సరాల నుంచి రోగ గ్రస్తులైన దాదాపు 300 మందికి న్యూట్రిషన్ ఫుడ్ అందించడం తో పాటు గత పది సంవత్సరాలుగా పేద వెనుకబడిన మహిళలను చేరదీసి కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చి వారికి ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేస్తున్నారు. మిషన్ తీసుకున్న మహిళలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని కుట్టు మిషన్ లు ఉపయోగిం చుకుని మహేంద్ర చెప్పినట్లు ఆర్థికంగా స్థిరపడేందుకు ముద్ర వంటి లోన్‌లు కూడా ఇచ్చేందుకు ప్రభుత్వ ఉద్యోగుల సహకరిస్తారు. రాజకీయంగా మేము కూడా మీకు తోడ్పాటుగా ఉంటాం, మీరందరూ మీ కళ్ళ మీద నిలబడి మరో పదిమందికి ఆదర్శంగా నిలిచి పనిని ఇటువంటి అవకాశాల్ని మరింత మందికి కల్పించే విధంగా మెలగాలనీ కోరుకుంటున్నారు. ఒక మహిళ తన కాళ్ళ మీద తాను నిలబడి కుటుంబం లో నలుగురికి లబ్ది ..20 కుట్టు మిషన్లు అంటే 80 మందికి లబ్ది పొందినట్లే...

వ్యక్తి కంటే వ్యవస్థకు బలం ఉంది శోభా చెప్పినట్లుగా మీరందరూ కలిసి ఒక వ్యవస్థగా ఏర్పడితే ప్రభుత్వ ఆర్డర్లను పొందేందుకు నిరంతరంగా మనకి పని లభించేందుకు అవకాశం ఉంది. మొన్నటి సభలో ఆయన తెలిపినట్టుగా ఆయన సేవ అనే వయసపరుడు అయి పోయారు అనిపిస్తుంది. ఒక పదివేల రూపాయలు జేబులో ఉంటే కార్లో వెల్దాం.. 20,000 ఉంటే ఫ్లైట్లో వెల్తాం.. 50 వేలు ఉంటే ఫారిన్ లో జల్సా చేస్తామనుకునే ఈ సమాజంలో ఎప్పుడో ఎక్కడో ఒక్కరు.. నూటికో కోటికో ఒక్కరు మాత్రమే ఇటువంటి వారు మనకు తారసపడుతుంటారు. తమ ప్రొఫెషన్‌లో సఫలీకృతం అయినప్పటికీ ఉద్యోగ విరమణ అనంతరం కూడా తమ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. రిటైర్ అయినా బిడ్డల దగ్గర తమ విశ్రాంత విశ్రాంత జీవితాన్ని గడపకుండా సామాజిక సేవలో ఎందరికో ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు. సేవకు మారు పేరు ఆరుకోట్ల ఆంధ్రుల ఆరాధ్య దైవం మెగాస్టార్ పద్మ విభూషణ్ చిరంజీవి జన్మదిన రోజున ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నాను... ఎంతోమందికి లేమితనాన్ని తీర్చిన ఈ పవిత్ర ప్రార్దనా స్థలం నందు నిర్మల్ కుమార్ ఆయుష్షు మూడింతలు చేసి ఇలాటి సేవా కార్యక్రమాలు ముందుకు సాగించి నాలాంటి మరెందరి కోసం స్ఫూర్తి నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్ఐ అంకమ్మరావు




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 22)**

మార్కాపురం రూరల్ నూతన ఎస్సైగా అంకమ్మరావు గురువారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. నాలుగు రోజుల క్రితం జరిగిన బదిలీల్లో ఆయనను మార్కాపురం రూరల్ కేటాయించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ ఒంగోలు విఆర్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండ్లి పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నిఘా ఉంచుతామన్నారు. ఎటువంటి శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా చర్యలు తీసుకుంటానన్నారు.

## పార్టీకి సేవలందించిన గోగినేని రామారావుని అభినందించిన టిడిపి పార్టీ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)**

ఒంగోలు నియోజకవర్గానికి చెందిన గోగినేని రామారావుకి మన టీడీపీ యాప్ ద్వారా కంటెంట్‌ను షేర్ చేయడంలో టాప్ పెర్ఫార్మర్ గా నిలిచినందుకు మీకు అభినందనలు అని టీడీపీ పార్టీ వర్గాలు తెలిపాయి. లెటర్‌ను ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ చేతులమీదుగా గోగినేని రామారావు అందుకున్నారు. గత ఎన్నికల్లో కూటమి సాధించిన చారిత్రాత్మకమైన విజయంలో మీవంటి క్రియాశీలక కార్యకర్తలదే కీలకపాత్ర. గత ఐదేళ్ళలో మీరంతా పార్టీకి మీ కుటుంబానికి మించిన ప్రాధాన్యం ఇచ్చి రాత్రనక పగలనక పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లారు. అందుకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. తెలుగు వాడి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టి తెలుగు ప్రజలని ప్రపంచంలోనే ఉత్తమ స్థానం లో చూడడమే మన తెలుగు దేశం పార్టీ సంకల్పం. ఈ సంకల్పానికి తోడుగా మీరూ నడిచి, మన పార్టీ ని అన్ని వెలలా పరిరక్షించవలసిందిగా నా మనవి. మీ కృషిని ఇలాగే కొనసాగిస్తూ, మన టీడీపీ యాప్‌ను మరింతగా ప్రజలకు చేరువ చేయాలని మిమ్మల్ని కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్ సంక్షేమాభివృద్ధి, ప్రజలకు మంచి భవిష్యత్తు లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్న కూటమి ప్రభుత్వం పై బురద జల్లే కార్యక్రమం కొనసాగుతూనే ఉంది. కాబట్టి ఈ అబద్దపు ప్రచారాలను తిప్పికొట్టి ప్రజలకు వాస్తవాలను తెలియజేయడంలో మీరు నిరంతరం కృషి చేయాల్సి ఉంటుంది. మీ కష్టాన్ని పార్టీ ఎప్పుడూ గుర్తుంచుకుంటుంది. దానికి నిదర్శనమే ఈ లేఖ తెలిపారు.

## అన్న క్యాంటీన్ నిర్వహణకు రూ.10,000 చెక్కు అందజేత



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఆగస్టు 22)**

బల్లికురవ మండలం కొమ్మినేనివారిపాలెం గ్రామానికి చెందిన మల్లిపెద్ది హనుమంతరావు అన్న క్యాంటీన్ నిర్వహణకు రూ. 10,000 చెక్కును విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు అందించారు. జగన్ రెడ్డి అన్న క్యాంటీన్‌లను మూసేసి పేదల నోటి దగ్గర ముద్దను తీసేసాడని. తెదేపా ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోనే అన్న క్యాంటీన్‌ను ప్రారంభించి చంద్రబాబు తన సహృదయత చాటుకున్నారన్నారు. మల్లి పెద్ది హనుమంతరావు చేసిన ఈ మంచి పని మరెందరికో స్ఫూర్తిని ఇస్తోందని, పేదల ఆకలి తీర్చే కార్యక్రమానికి 10వేల రూపాయలు విరాళం అందించి ఆ గొప్ప కార్యక్రమంలో భాగస్వామ్యం కావటం అభినందనీయమని మంత్రి పేర్కొన్నారు.


## పోలూరు నరసింహారావు వైసీపీ పార్టీకి రాజీనామా




**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 22)**

మాచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు వైసీపీ పార్టీకి నేడు రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని వైసీపీ మాచర్ల పట్టణ అధ్యక్షులు పోలా శ్రీనివాసరావుకు బుధవారం వైసీపీ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ప్రస్తుత మాచర్ల మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు అనారోగ్య కారణాలతో రాజీనామా చేయడంతో శుక్రవారం మాచర్ల మున్సిపల్ చైర్మన్‌గా పోలూరి నరసింహారావు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ క్రమంలో ఆయన వైసీపీ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి సమక్షంలో చైర్మన్‌గా పోలూరి నరసింహారావు పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు.

## మార్కాపురం పట్టణ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సైదుబాబు




**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, ఆగస్టు 22)**

మార్కాపురం పట్టణ ఎస్ఐగా నియమితులైన సైదు బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం కృషి చేస్తా అని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజల సహకారం ఉంటేనే నేరాల నియంత్రణ సాధ్యం అవుతుందని అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సైదు బాబుని పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# 29, 30 తేదీల్లో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత సమావేశాలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత సమావేశాలు ఆగస్టు 29, 30 తేదీలలో ఒంగోలులో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు తెలియజేశారు. గురువారం స్థానిక సుందరయ్య భవన్లో ప్రజా సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ సమావేశాలకు రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి 200 మంది ప్రతినిధులు హాజరవుతున్నా రని, ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు, మాజీ ఎంపీ ఏ.విజయ్ రాఘవన్, ప్రధాన కార్యదర్శి బి వెంకట్ పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న భూమి, వేతనాలు, ఉపాధి, సామాజిక సమస్యలు, నివాస ప్రాంతాల్లోని మౌలిక సౌకర్యాలు తదితర సమస్యల పరిష్కారం కోసం చేపట్టాల్సిన ఉద్యమాల గురించి ఈ సమావేశాల్లో చర్చిస్తామని తెలిపారు. వ్యవసాయ రంగంలోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ ఈ కాలంలో అనేక మార్పులు వస్తున్నాయని, వాటిపై సమగ్ర అధ్యయనం, ఆ రిపోర్టులపై ప్రధానంగా ఈ సమావేశాల్లో చర్చిస్తామని అన్నారు. అనేక పోరాటాలతో సాధించుకున్న హక్కులు, చట్టాలను పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని, హక్కులు నిలబెట్టుకునేందుకు చేపట్టనున్న పోరాటాలు ఈ సమావేశాల్లో ప్రధాన ఎజెండా కానున్నాయని తెలిపారు. అసైన్డ్ భూములను అన్యాక్రాంతం కాకుండా అడ్డుకొనే 9/77 యాక్ట్‌ను గత ప్రభుత్వం తొలగించే చర్యలకు పాల్పడిందని, వ్యవసాయ కార్మిక సంఘాలు, ప్రజాతంత్ర శక్తులు దాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశాయాన్నారు. నేడు నూతనంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం భూములు విషయంలో గత ప్రభుత్వం అనుసరించిన వైఖరినే అనుసరించేలా కనిపిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు పెద్ద సంఖ్యలో అన్యాక్రాంతమయ్యాయని, వాటిని వెలికి తీసి అర్హులైన పేదలకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని, లేకపోతే పేదల్ని సమీకరించి ఉద్యమిస్తామని అన్నారు. ఈ సమావేశాలు జయప్రదానికి ప్రజలు అన్ని విధాలా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ఈ సమావేశాల జయప్రదానికి వివిధ ప్రజాసంఘాలతో నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ రెండు రోజుల సమావేశాలు సుందరయ్య భవన్ లో జరుగుతాయని, 29వ తేదీ ఉదయం 9.30 గంటలకు ప్రారంభ సభ జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు సయ్యద్ హనీఫ్, చీకటి శ్రీనివాసరావు, జి శ్రీనివాసులు, జీ రమేష్, బి రఘురాం, వి బాలకోటయ్య, టి తిరుపతిరావు, పి. కల్పన, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కేజీ మస్తాన్, వెల్లంపల్లి ఆంజనేయులు, కే వెంకటేశ్వర్లు, ఉబ్బా వెంకటేశ్వర్లు, తంబి శ్రీనివాసులు, సయ్యద్ హుస్సేన్, బి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు

# నగరవనం రాష్టానికే, జిల్లాకే గర్వకారణం

## నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 22)

300 ఎకరాల్లో 4 కోట్ల రూపాయల ఖర్చుతో నగరవనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని, మంత్రి నారా లోకేష్‌ని ఆహ్వానిస్తున్నిమని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా నెల్లూరు జిల్లా ప్రజలందరికి పిలుపునిస్తున్నామన్నారు. ఈ నగరవనాన్ని సందర్శించండి. గురువారం ఉదయం నెల్లూరు నగర వనంలో జరుగుతున్న పనులను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఈ నగర వనాన్ని గాలికి వదిలేశారు. ఆ నాటి వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడిగా ఈ నగర వనం కోసం అనేక ప్రయత్నాలు శక్తివంచన లేకుండా చేశారు. కానీ ఫలితం మాత్రం శూన్యమని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ మూడు నెలల్లో పనులు చాలా వేగవంతంగా జరిగాయి. మరో 15 రోజుల్లో పనులు పూర్తిచేసి, ఈ నగర వనాన్ని ప్రజలకు అందిస్తామని, ఈ నగరవనాన్ని సందర్శించండి అంటూ నెల్లూరు జిల్లా ప్రజలందరికి పిలుపునిస్తున్నట్లు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు.

# జిల్లా పశ్చిమ ప్రాంతాన్ని హార్టికల్చర్ కేంద్రంగా మార్చాలి

## కలెక్టర్ తమీమ్ ఆన్ సారియా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)

జిల్లాను, ముఖ్యంగా పశ్చిమ ప్రాంతాన్ని హార్టీ కల్చర్ కేంద్రంగా మార్చడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఈ దిశగా మండలాలవారీగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె ప్రకాశం భవనంలో హార్టీ కల్చర్ మైక్రో ఇరిగేషన్ శాఖలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. జిల్లాలో సాగవుతున్న ఉద్యాన పంటల విస్తీర్ణం, వీటి విస్తీర్ణాన్ని పెంచేందుకు ఉన్న అవకాశాలు, రైతులకు సబ్సిడీపై ఇస్తున్న పరికరాలు, పథకాలపై ఆమెకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ సాగులో ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించేలా రైతులకు అవసరమైన సూచనలు, సాంకేతిక సలహాలు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి అధికారులు ఇచ్చేలా చూడాలని ఆదేశించారు. ఈ దిశగా అధికారుల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. వచ్చే ఐదేళ్లలో ఉద్యాన పంటల సాగులో ప్రకాశం జిల్లా ఏవిధంగా ముందడుగు వేయాలో ఈ నెలాఖరు నాటికి ప్రణాళికలు రూపొందించి తనకు సమర్పించాలని ఆమె చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన అధికారి గోపీచంద్, ఏ.పి.ఎం.ఐ.పి. పి.డి. పి.వి.రమణ, ఎం.హెచ్.ఒ.లు, ఎం.ఐ.ఏ.ఓ.లు పాల్గొన్నారు.

# ముండ్లమూరు ఎస్ఐగా నాగరాజు



(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, ఆగస్టు 22)

ముండ్లమూరు మండల ఎస్ఐగా వై నాగరాజు గురువారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలలో భాగంగా ముండ్లమూరు స్టేషన్ యస్ఐగా బాధ్యతలు తీసుకున్నారు. 2012 బ్యాచ్‌కి చెందిన యస్.ఐ వై. నాగరాజు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పలు పోలీస్ స్టేషన్‌లలో పని చేశారు. యస్.ఐ నాగరాజు మీడియాతో మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.

# ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపిన సిఐలు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)

సాధారణ బదిలీలలో భాగంగా ఒంగోలు డిసిఆర్బి నుండి పామూరు సర్కిల్ సిఐగా యం భీమా నాయక్, పొదిలి సీఐగా టి వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. అనంతరం ఆయా సర్కిల్‌లలో రిపోర్ట్ చేసుకున్న తదుపరి గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల పర్యవేక్షణలో అప్రమత్తంగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాల అణచివేతలో, నేర నియంత్రణలో ప్రధాన పాత్ర పోషిస్తూ, మహిళలు, పిల్లలు భద్రతకు కృషి చేయాలని, ప్రజా సమస్యలను పరిష్కరించుటకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు.

# ఎమ్మెల్యే ఆరని ఇంట్లో మెగాస్టార్ బర్త్ డే వేడుకలు







(షణ్ముఖ వెలుగు, తిరుపతి, ఆగస్టు 22)

మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు ఇంట్లో ఘనంగా నిర్వహించారు. తిరుమల శ్రీవారి దర్శనం చేసుకున్న తర్వాత నేరుగా ఆరని ఇంటికి చేరుకున్న మెగాస్టార్ అక్కడ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మెగా స్టార్ సతీమణి ఉన్నారు.

# బైరాపునేని వెంకటనారాయణ పార్థివ దేహాన్ని సందర్శించిన మంత్రి డాక్టర్ స్వామి



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, ఆగస్టు 22)

మండలంలోని కెల్లంపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బైరాపునేని వెంకటనారాయణ గురువారం అనారోగ్య సమస్యతో మృతి చెందారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయులు స్వామి మృతుడు వెంకటనారాయణ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు,అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం వెంకటనారాయణ ఇంటిముందు అరుగుపై కూర్చుని మంత్రి స్వామి గ్రామస్తులతో డ్వాక్రా సంఘాల మహిళలతో కొంతసేపు ముచ్చటించారు. మంత్రి వెంట మండల టిడిపి కన్వీనర్ చేరెడ్డి నర్సారెడ్డి,రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి ఎర్రమోతు శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు తుళ్లూరి నరసింహారావు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గొంటూ హనుమారెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు రేగుల వీరనారాయణ, రమేష్ చౌదరి, బీసీ నాయకులు బాల నరసయ్య, గ్రామ టిడిపి నాయకులు, తదితరులు ఉన్నారు.

# పేదవాళ్ళకు సహాయం చేస్తున్న గొప్ప వ్యక్తి చిరంజీవి ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)

సినీ హీరో పద్మవిభూషన్ డా.మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకల్లో భాగంగా ఒంగోలులో కొత్త కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న రెడ్ క్రాస్ సొసైటీలో ప్రకాశం జిల్లా చిరంజీవి యువత నిర్వహించిన ఉచిత రక్తదాన కార్యక్రమంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి , ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు పాల్గొని రక్త దాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పుట్టిన రోజు కేక్‌నీ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ సినీ రంగం లో గొప్ప పేరు తెచ్చుకొని, బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ పెట్టి అనేక మంది పేదవాళ్ళకు సహాయం చేస్తూ ,పద్మ విభూషణ్ అవార్డు అందుకున్న గొప్ప వ్యక్తి చిరంజీవి అని, ఆయన బాటలో చిరంజీవి ఫ్యాన్స్ కూడా నడుస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, మాజీ మునిసిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాస రావు, అయినాబత్తిన ఘనశ్యామ్ , తాతా ప్రసాద్, కార్పొరేటర్ రమేష్, ఉమ్మడి ప్రకాశం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు జనసేన నాయకులు ఆడుసుమల్లి వెంకట్రావు, జడ బాల నాగేంద్రం, తదితర నాయకులు చిరంజీవి అభిమానులు, జనసేన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మంచినీటి పైప్‌లైన్ పనులకు భూమి పూజ

## ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)

ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ 1 నుంచి నవోదయ విద్యాలయ వరకు 79 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న మంచినీటి పైప్‌లైన్ పనులకు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ రావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు నవోదయ విద్యార్థులు పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించిన అతిథులు పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ నవోదయ విద్యార్థుల మంచినీరు కోసం పడుతున్న ఇబ్బందులు తొందరలో తొలగిపోతాయన్నారు. పైప్ లైన్ పనులు పూర్తి అయిన వెంటనే సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నుంచి మంచి నీటిని అందిస్తామన్నారు. గతంలో ఇక్కడకి వచ్చిన తనకు విద్యార్థులు తాగునీరు వసతి లేకపోవడంతో తాము ఇబ్బంది పడుతున్నామని, తన దృష్టిని తీసుకు వచ్చిన పిదప ఢిల్లీలోని నవోదయ ఉన్నత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయర్ గంగాడ సుజాతతో పాటు నవోదయ ప్రిన్సిపల్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

షణ్ముఖ
# వెలుగు
ePaper
www.shanmukhavelugu.com


## బాలల హక్కుల పరిరక్షణకు తీర్మానాలు జరగాలి

**గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్,**

**గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు**




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 22)**
రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా శుక్రవారం నుంచి గ్రామపంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించడం సంతోషకరమైన విషయమని, ఈ సభలు గ్రామాభివృద్ధికి, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు మంచి పరిణామం అని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు అన్నారు. ఈ గ్రామ సభలలో భావి భారత పౌరులైన బాలల హక్కుల గురించి తీర్మానాలు చేయాలని, ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ అధికారులను గ్రామ ప్రజలను కోరుతున్నామని అన్నారు.మరి ముఖ్యంగా బాలల హక్కుల పరిరక్షణకు, బాల్య వివాహాల రహిత గ్రామాల లక్ష్యసాధనకు, బాల కార్మికులు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడానికి తీర్మానాలు చేయాలని మనవి చేసుకున్నట్లు తెలిపారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న దేవాదాయ శాఖ మంత్రి ఆనం





**(షణ్ముఖ వెలుగు, తిరుమల, ఆగస్టు 22)**
ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి వర్గ సహచరులను, రాష్ట్ర ప్రజలను చల్లగా ఆశీర్వదించి ఆయు ఆరోగ్య అష్టైశ్వర్యాలు ప్రసాదించి సుఖశాంతులతో వర్ధిల్లేలా ఆశీర్వదించమని కోరుకున్నానని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం ప్రాతః కాల సమయంలో ప్రముఖ సినీ హీరో చిరంజీవి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కుటుంబ సమేతంగా కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారిని దర్శించుకుని సేవించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీవారిని దర్శించుకున్న వీరికి రంగనాయక మండపంలో ఆలయ మర్యాదలతో అర్చకులు ఆశీర్వచనం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శ్రీవారి దర్శనానంతరం ఆలయం వెలుపల మంత్రి మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి వర్గ సహచరులను, రాష్ట్ర ప్రజలను చల్లగా ఆశీర్వదించి ఆయు ఆరోగ్య అష్టైశ్వర్యాలు ప్రసాదించి సుఖశాంతులతో వర్ధిల్లేలా ఆశీర్వదించమని కోరుకున్నానని, రాష్ట్రం సుభిక్షంగా,సస్యశ్యామలంగా ఉండాలని కోరుకున్నానని కోరుకున్నాను అని తెలిపారు. మంత్రి వెంట తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, ఆనం కైవల్యారెడ్డి తదితరులు ఉన్నారు.

## శివారెడ్డిని ఆశీర్వదించిన కనిగిరి వైసీపీ ఇంఛార్జి దద్దాల




**(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, ఆగస్టు 22)**
మండలంలోని పెద్దర్లపాడులో చిలకల వారి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వరుడు శివారెడ్డిని కనిగిరి వైసీపీ ఇంఛార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఓకే రెడ్డి, మండల సుదర్శన్, మేకల మాలాద్రి, భూమిరెడ్డి కొండారెడ్డి, బొర్రా రెడ్డి, పూలు జయరాం రెడ్డి, పోలిశెట్టి రాజా, ఉండేలా రామ్ రెడ్డి,కటికల వెంకట రత్నం, గొబ్బిల శ్రీను,రాజశేఖర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 36వ రోజు నగరంలో అన్నదాన కార్యక్రమం







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)**
ఒంగోలు నగరంలో జనసేన ప్రచార కమిటీ కోఆర్డినేటర్ జడ బాల నాగేంద్ర ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రం నందు గురువారం మధ్యాహ్నం 36వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్విహిరామంగా చేపడుతున్నారు. అభిమాన నాయకుడు మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ అడ్వకేట్ ఆరిగ శ్రీనివాసరావు, తెలుగుదేశం నాయకురాలు చంగలశెట్టి మంగమ్మ, చంగలశెట్టి అశోక్, పువ్వాడ శ్యామ్ విచ్చేశారు. మెగాస్టార్ చిరంజీవి కుటుంబ సభ్యుల సేవాస్ఫూర్తితో, పవన్ కళ్యాణ్ సూచనలతో డొక్కా సీతమ్మ అన్నదాన కేంద్రంలో దాతల సహకారంతో నిర్వి రామంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు జడబాల నాగేంద్ర తెలియజేశారు. మెగాస్టార్ అభిమాని అయిన డాక్టర్ చెంచు రామిరెడ్డి, జస్వంత్ రెడ్డి ఆర్థిక సహకారంతో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని జడా బాల నాగేంద్ర తెలిపారు. అనంతరం అతిథులను జడ బాల నాగేంద్ర ఘనంగా సత్కరించారు.

## పరిమళించిన లుంబిని విద్యార్థుల మానవత్వం

**మానవతా దృక్పథంతో ఆర్థిక సాయం చేసిన లుంబిని విద్యాలయం**

**వాచ్‌మెన్ వైద్య ఖర్చులకు రూ.40 వేలు ఆర్థిక సాయం**



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 22)**
నెల్లూరు జిల్లా చేజర్ల మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాల అయిన లుంబిని విద్యాలయంలో గతంలో 15 సంవత్సరాలు వాచ్ మెన్‌గా పనిచేసిన బి.నరసింహులు కొద్ది రోజులుగా అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చేరడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న ఆ పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు ప్రతిరోజు ఆప్యాయంగా పలకరించే ఆ వాచ్ మెన్ నరసింహులు ఆరోగ్యం కుదుటపడాలని ఆయన వైద్య ఖర్చులకు లుంబిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం కలిపి మానవతా దృక్పథంతో 40 వేల రూపాయలు పోగు చేసి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. మా పాఠశాల విద్యార్థుల మనసు చాలా గొప్పదని ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి అండగా ఉండాలని వారు చేసిన ఈ చిరు సాయంకి పాఠశాల యాజమాన్యం కరస్పాండెంట్ బి.రమేష్ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఆగస్టు 22)**
మాచర్ల నియోజకవర్గం జమ్మలమడక గ్రామంలో మెగాస్టార్ చిరంజీవి, 70 వ జన్మదిన వేడుకలను మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. మెగాస్టార్ పుట్టినరోజు సందర్భంగా చిరంజీవి అభిమానులు తమ దైన రీతిలో జమ్మలమడక ఎంపీ యు పి స్కూల్లో హెడ్ మాస్టర్ చేతుల మీదుగా స్కూల్ పిల్లలకు పలకలు, పెన్నులు, ప్యాడ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మెగా ఫ్యాన్స్ మెగా ఫ్యామిలీ గురించి మాట్లాడుతూ మూడు తరాలను మెప్పించిన నటుడు మెగాస్టార్ చిరంజీవి తెలుగు సినిమాలో సంచలనం. సీనియర్ ఎన్టీఆర్ నుంచి జూనియర్ ఎన్టీఆర్ వరకు మూడు తరాలతో పోటీపడిన ఏకైక నటుడు మెగాస్టార్ చిరంజీవి అన్నారు. సుప్రీం హీరోగా అనేకమంది అభిమానాన్ని సంపాదించారు. కలెక్షన్ల పరంగా టాలీవుడ్‌లో కొత్త రికార్డులు నెలకొల్పారు. సినీ రంగాన్ని ఆయన ఒక పెద్ద అన్నయ్యగా ఎందరో అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలచిపోయే హీరోగా అందరి అభిమానాన్ని పొందిన మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు మెగా ఫాన్స్.

## పామూరు ఎస్ఐ ఎం సైదుబాబును సత్కరించిన పేతురు



**(షణ్ముఖ వెలుగు, పామూరు, ఆగస్టు 22)**
సాధారణ బదిలీపై మార్కాపురం వెళుతున్న పామూరు ఎస్ఐ ఎం సైదుబాబుని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు గుంటగాని పేతురు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామూరు మండలంలో బడుగు,బలహీన జరుగుతున్న అన్యాయాలపై ఉక్కు పాదం మోపి వారికి న్యాయం చేశారని కొనియాడారు. ఆయన వెంట సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లోకసాని రవికుమార్, ఎస్టీ సెల్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు జగన్నాథం మల్లికార్జున, ఎన్నిమెర్ల టిడిపి నాయకులు వెంకటేశ్వర్లు, పామూరు మండల అధ్యక్షులు రాజారామ్, ఎలమందల నాయిబా, అనిల్, జక్కుల వెంకటలక్ష్మి,మరియమ్మ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కార్ కేర్ అండ్ స్టూడియో గ్యారేజ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల, ఎంపీ మాగుంట





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 22)**
ఒంగోలులోని మినీ స్టేడియం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కార్ కేర్ అండ్ స్టూడియో గ్యారేజ్‌ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిలు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు నిర్వాహకులు కార్తీక్,చైతన్య స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు చేపట్టి కార్ కేర్ స్టూడియోను ప్రారంభించారు. నూతనంగా ప్రారంభించిన ఈ కార్ కేర్ స్టూడియో మంచి ప్రజాదరణ పొందాలని వారి ఆకాం క్షించారు. ఈ కార్ర్యమంలో మాజీ పోతుల రామారావు, తాత ప్రసాద్, అయినా బత్తిన ఘన శ్యాం,బండారు మదన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిఎస్‌పురం రానున్న మంత్రి, కలెక్టర్

**(షణ్ముఖ వెలుగు, సిఎస్‌పురం, ఆగస్టు 22)**
ఉపాధి హామీ పథకం గ్రామ సభల్లో పాల్గొనేందుకు శుక్రవారం మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిలు సిఎస్‌పురం రానున్నారు. మండల కేంద్రంలో మధ్యాహ్నం 2 గంటలకు జరిగే గ్రామ సభకు ప్రముఖులు రానున్నారు. గ్రామ సభకు సంబంధించి ఇప్పటికే ఎంపిడిఓ ఏర్పాట్లు చేస్తున్నారు. టీడీపీకి చెందిన సర్పంచ్ కావడం, సిఎస్‌పురం వెనుకబడ్డ ప్రాంతం కావడంతో అక్కడ భూ సమస్యలు అధికంగా ఉండడంతో గ్రామ సభ అక్కడ ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

## అంగన్‌వాడీ స్కూల్ పిల్లలకు ఓపీ కార్డులు



**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, ఆగస్టు 22)**
మండలంలోని అంగన్వాడి స్కూల్ పిల్లలకి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సేవా సంస్థ ఒంగోలు ఆధ్వర్యంలో ఒంగోలు పట్టణంలోని 21 ఆసుపత్రులకు ఉచితంగా ఓపి కార్డులు అందజేయనున్నట్లు ఆ సంస్థ ప్రెసిడెంట్ ఎన్ఎం సుభాని తెలిపారు. గురువారం మండల కేంద్రమైన మద్రిపూడి అంగన్వాడి వెస్ట్ కేంద్రంలో పలు అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలకు సుభాని ఓపి కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్డు ద్వారా పిల్లలకు ఉచితంగా ఓపి చూడడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కెపి హైమావతి, ఏ.సుధేష్ణ, ఎం.కేజీయ,కె.శాంతమ్మ, ఎం.గ్రేసమ్మ, కామేశ్వరి, ప్రభావతి, జ్యోతి అంగన్‌వాడీ కేంద్రాల పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మద్రిపూడి ఎస్ఐ రమేష్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ ఎస్సీ సెల్ విభాగం నాయకులు




**(షణ్ముఖ వెలుగు, మద్రిపూడి, ఆగస్టు 22)**
మద్రిపూడి నూతన ఎస్ఐగా రమేష్ బాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మద్రిపూడి మండల ఎస్సీ సెల్ విభాగం నాయకులు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సైని కలిసిన వారిలో జిల్లా మాదిగ జర్నలిస్ట్ ల ఫోరమ్ అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురిజాల పోలయ్య, కరెంట్ డిపార్ట్మెంట్ సిబ్బంది గురిజాల జార్జి,ఎస్సీ విభాగం నాయకులు గురిజాల రాజు, కొండ్రు జాన్, నేలపాటి నరసయ్య, గురిజాల పెద్దయ్య, గురిజాల సామెలు తదితరులు ఉన్నారు.

## దివ్యాంగుడికి ఎంపీ వేమిరెడ్డి ఆర్థిక సాయం



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఆగస్టు 22)**
రైలు ప్రమాదంలో రెండు కాళ్ళు కోల్పోయిన దివ్యాంగుడికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి 50 వేలు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు. ఇందుకూరుపేట మండలం గంగపట్నం పల్లిపాళెం గ్రామానికి చెందిన పొనవాడ రమేష్ బాబు రైలు ప్రమాదంలో తన రెండు కాళ్ళు కోల్పోయారు. పిల్లలను చదివించే ఆర్థిక స్థోమత లేదని మొరపెట్టుకోవడంతో చలించిపోయిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తమ విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఆర్థిక సాయం అందుకున్న రమేష్ బాబు ఎంపీ వేమిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామసభలు

**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఆగస్టు 22)**
మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చేపట్టే నూతన పనుల గుర్తింపునకు గ్రామసభలు నిర్వహించటం జరుగుతుంది. గ్రామ సభలకు సర్పంచ్‌లు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొనవలసిందిగా కోరారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com